VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
AAERI MEMBER
QEAC No. E334
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
91(40) 27628184, 27674037
victoria.ashoknagar@gmail.com
www.victoriaoverseas.com

PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి : 05 సంచిక : 138 పేజీలు : 8
సోమవారం 27-10-2025 వెల : 5/-
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456


## మొంథా తుపాన్.. అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం




### -అధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ పై మొంథా తుపాన్ పెను ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగంతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 28వ తేదీ ఉదయానికి వాయుగుండం తీవ్రమైన తుపానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం

## బీఆర్ఎస్‌కు మళ్లీ గుర్తుల గుబులు




### -రోడ్ రోలర్, చపాతి మేకర్ భయం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. నామినేషన్ల విత్‌డ్రా ముగిసిన అనంతరం బరిలో నిలిచిన 58 మంది అభ్యర్థులకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తాజాగా ఎన్నికల గుర్తులను కేటాయించింది. దీంతో అభ్యర్థులంతా తమ ప్రచారాన్ని వేగవంతం చేసే ప్రయత్నాల్లో మునిగితేలుతున్నారు. అయితే ఈసీ కేటాయించిన గుర్తులు ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో, ముఖ్యంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శ్రేణుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. తమ సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్‌కు గతంలో మాదిరిగానే ఈ ఉప ఎన్నికలోనూ గుర్తుల టెన్షన్ తప్పేలా లేదు. బీఆర్ఎస్ ఎన్నికల గుర్తు అయిన


మిగతా 2లో


# రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

## -గెలుపు కోసం పార్టీల ప్రయత్నాలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ లో గెలుపు ఎవరిది. ఇప్పుడు రాజకీయంగా ఉత్కంఠ పెంచుతున్న ఎన్నిక ఇది. ఈ ఎన్నికలో గెలుపు మూడు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. కాంగ్రెస్ నుంచి నేరుగా మంత్రులు ప్రచారంలోకి దిగారు. సీఎం రేవంత్ కు ఇక్కడ గెలుపు వ్యక్తిగత ప్రతిష్ఠగా మారుతోంది. కేసీఆర్ ఈ ఎన్నికలో గెలుపు పైన ధీమా వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ సైతం గెలుపు పైన అంచనాల తో ఉంది. అయితే అసలు గ్రౌండ్ రిపోర్టు ఏంటి ఓటర్లు ఎవరి వైపు ఉన్నారనే అంశం పైన తాజా నివేదికలు ఆసక్తి కరంగా మారాయి. జూబ్లీహిల్స్ లో గెలుపు ఎవరికి దక్కినా రాష్ట్ర రాజకీయాల్లో

మిగతా 2లో



## కొమరం భీమ్ తరతరాలకు స్ఫూర్తి

### -మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం రోజున తన నెలవారీ రేడియో కార్యక్రమం “మన్ కీ బాత్”లో “జల్, జంగల్, జమీన్ హమారా” నినాదం కోసం ప్రాణాలర్పించిన ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ గురించి ప్రస్తావించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన కొమరం భీమ్‌కు మోదీ ఈ సందర్భంగా నివాళు లర్పించారు. భీమ్ ధైర్యం, త్యాగం గురించి ప్రస్తావించిన మోదీ, ఆయన లక్షలాది మంది హృదయాలపై, ముఖ్యంగా గిరిజన సమాజంలో చెరగని ముద్ర వేశారని అన్నారు. అలాగే, కొమరం భీమ్ కథ తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని కూడా ప్రధాని మోదీ చెప్పారు.“ఇప్పుడు నేను మిమ్మల్ని గతస్మృతిలోకి తీసుకెళ్తాను. 20వ శతాబ్దం ప్రారంభంలో ఊహించుకోండి! ఆ సమయంలో స్వేచ్ఛకు ఎక్కడా ఆవకాశం లేదు. బ్రిటిష్ వారు భారతదేశం అంతటా దోపిడీ చేస్తూ అన్ని హద్దులను దాటేశారు. ఆ కాలంలో హైదరాబాద్‌లో దేశభక్తిగల ప్రజలపై అణచివేత మరింత భయంకరమైనదిగా ఉండేంది. వారు క్రూరమైన, కనికరం లేని నిజాం దురాగతాలను కూడా భరించవలసి వచ్చింది. అప్పుడు పేదలు, అణగారిన, గిరిజన వర్గాలపై జరిగిన దారుణాలకు అవధులు లేవు. వారి భూములను లాక్కున్నారు భారీ పన్నులు కూడా విధించారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలిపినవారి చేతులు కూడా

మిగతా 2లో



## డీఎన్ఏ ఆధారంగా 18 మృతదేహాల అప్పగింత

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)కర్నూలు జిల్లాలో రెండు రోజుల కింద జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో సజీవ దహనమైన ప్రయాణికుల మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించారు. ఒక మృతదేహం మినహా మిగతా డెడ్‌బాడీస్‌ను డీఎన్ఏ టెస్టుల అనంతరం వారి కుటుంబసభ్యులకు అప్పగింత ప్రక్రియ పూర్తయింది. ఈ మేరకు అధికారులు తీసుకున్న చర్యలు, తుది నివేదిక వివరాలను కర్నూలు జిల్లా కలెక్టర్, ఎస్పీ వెల్లడించారు.

**డీఎన్ఏ ఆధారంగా 18 మృతదేహాల అప్పగింత**

వేమూరి కావేరి ట్రావెల్స్ ప్రమాదంలో చనిపోయిన వారి మృతదేహాలు తీవ్రంగా కాలిపోవడంతో, వాటిని గుర్తించడం కష్టమైంది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం మృతదేహాలకు, వారి కట్నుంబసభ్యులకు డీఎన్ఏ టెస్టులు నిర్వహించింది. ఆ నివేదిక ఆధారంగా గుర్తించిన 18 మంది మృతదేహాలను అధికారులు వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మొత్తం ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎ. సిరి స్వయంగా

మిగతా 2లో

## ఈ ఉప ఎన్నికతో బీఆర్ఎస్ రాజకీయ సమాధి తప్పదు



### -గత బీఆర్ఎస్ పాలన మొత్తం అవినీతి, విధ్వంసమేనని విమర్శ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరగబోయే ఉపఎన్నికతో బీఆర్ఎస్ కథకు చరమగీతం పాడబోతున్నామని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చారిత్రక తీర్పు ఇచ్చి, బీఆర్ఎస్‌ను రాజకీయంగా సమాధి చేయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం నాడు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా వెంగళరావునగర్ డివిజన్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన

మిగతా 2లో



## బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం

### -సోనియా, రాహుల్‌తో స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల

2

## మనసు మార్చుకున్న వైసీపీ

### -తుపాను ఎఫెక్ట్ వల్ల రాష్ట్రవ్యాప్త ఆందోళనలు వాయిదా




2లో

## మద్యం తాగి బస్సు నడిపే డ్రైవర్లు టెర్రరిస్టులతో సమానం

### -తాగుబోతు బైకర్ నిర్లక్ష్యం వల్లే ఘోరం జరిగిందని వెల్లడ




2లో

## కవిత పాదయాత్ర వెనుక బిగ్ రీజన్.?



2

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సోమవారం 27 అక్టోబర్2025

# రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

కీలక మలుపుగా మారటం ఖాయంగా కనిపిస్తోంది. ఉప ఎన్నికలో గెలుపు ద్వారా తన ప్రభుత్వం పైన ఉన్న సానుకూలతను భవిష్యత్ సమీకరణాలకు పునాదిగా మలచుకోవాలని రేవంత్ భావిస్తున్నారు. ఇందు కోసం ప్రతీ డివిజన్ కు మంత్రులను బాధ్యులను చేసారు. పలువురు నేతలను మొహరించారు. తాను స్వయంగా ప్రచార బరిలోకి దిగాలని డిసైడ్ అయ్యారు. అటు కేసీఆర్ ఇప్పటికే జూబ్లీహిల్స్ లో సునీత గెలుస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మెజార్టీ లెక్కలు చెబుతున్నారు. కేటీఆర్ – హరీష్ కు జూబ్లీహిల్స్ లో ప్రచారం ఎన్నికల మేనేజ్ మెంట్ బాధ్యతలు అప్పగించారు. బీజేపీ నుంచి ముఖ్య నేతలు ప్రచారంలోకి దిగారు.కాగా, ఇక్కడ స్థానిక అంశాలు – సామాజిక సమీకరణాలే కేంద్రంగా ఎన్నిక జరుగుతున్నట్లు స్పష్టం గా కనిపిస్తోంది. బీఆర్ఎస్ సెంటిమెంట్ ప్రభుత్వ వ్యతిరేకత పైనే ఆశలు పెట్టుకుంది. కాంగ్రెస్ స్థానికంగా సామాజిక సమీకరణాలు ఎంఐఎం పరోక్ష సహకారంతో పెద్ద సంఖ్యలో ఉన్న మైనార్టీ ఓటింగ్ తమకు కలిసి వస్తుందని భావిస్తోంది. అయితే పార్లమెంట్ ఎన్నికల తరహాలోనే ఇక్కడా తమకు అనూహ్య ఫలితం వస్తుందని బీజేపీ నేతలు చెబుతున్నారు. అయితే ఇక్కడ తాజాగా వస్తున్న సర్వే నివేదికలు మాత్రం ఫలితం ఏ ఒక్క పార్టీకి పూర్తి స్థాయిలో అనుకూలంగా లేదని తేల్చి చెబుతున్నాయి. నువ్వా నేనా అన్నట్లుగా కాంగ్రెస్ – బీఆర్ఎస్ మధ్య ఉన్నట్లుగా సర్వే లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. కాగా, ఈ నివేదికలతో రేవంత్ వ్యూహం మార్చారు. కేసీఆర్ ఓటర్లను ఆకట్టుకోవటానికి ఫార్ములా మార్పు చేస్తున్నారు. చివరి వారంలో చోటు చేసుకునే సమీకరణాలే ఇక్కడ ఏ పార్టీకి అయినా విజయానికి దోహదం చేసే అవకాశం ఉందని సర్వే రిపోర్టులు తేల్చి చెబుతున్నాయి. దీంతో జూబ్లీహిల్స్ కేంద్రంగా చోటు చేసుకునే పరిణామాల పై ఉత్కంఠ కొనసాగుతోంది.

# కొమరం భీమ్ తరతరాలకు స్ఫూర్తి

నరికివేయబడ్డాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.
అప్పుడు యువకుడిగా ఉన్న కొమురం భీమ్ ఈ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. "అటువంటి క్లిష్ట సమయాల్లో, సుమారు 20 సంవత్సరాల వయస్సు గల యువకుడు ఈ అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడ్డాడు. ఈ రోజు నేను ఆ యువకుడి గురించి ఒక ప్రత్యేక కారణం కోసం చర్చిస్తున్నాను. అతని పేరును వెల్లడించే ముందు అతని ధైర్యం గురించి నేను మీకు చెబుతాను.
నిజాంకు వ్యతిరేకంగా ఒక మాట మాట్లాడటం కూడా నేరం అయిన ఆ కాలంలో ఆ యువకుడు సిద్ధిఖీ అనే నిజాం అధికారిని బహిరంగంగా సవాలు చేశారు. రైతుల పంటలను జప్తు చేయడానికి సిద్ధిఖీని నిజాం పంపాడు. కానీ అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సిద్ధిఖీని ఆ యువకుడు చంపారు. అనంతరం అరెస్టును కాకుండా విజయవంతంగా తప్పించుకోగలిగారు. నిజాం నిరంకుశ పోలీసుల నుంచి తప్పించుకుని, ఆ యువకుడు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న అస్సాంకు చేరుకున్నారు.
నేను చెబుతున్న ఆ గొప్ప వ్యక్తి కొమరం భీమ్. ఆయన జయంతి అక్టోబర్ 22న జరిగింది. కొమరం భీమ్ ఎక్కువ కాలం జీవించలేదు. ఆయన కేవలం 40 సంవత్సరాలు మాత్రమే జీవించారు, కానీ ఆయన జీవితకాలంలో లెక్కలేనన్ని మంది ప్రజల హృదయాలపై, ముఖ్యంగా గిరిజన సమాజంపై చెరగని ముద్ర వేశారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారిలో ఆయన కొత్త బలాన్ని నింపారు. ఆయన వ్యూహాత్మక నైపుణ్యాలకు కూడా ప్రసిద్ధి చెందారు. నిజాం పాలనకు ఆయన పెద్ద సవాలుగా మారారు. 1940లో నిజాం మనుషుల చేతిలో ఆయన హత్యకు గురయ్యారు. ఆయన గురించి వీలైనంత ఎక్కువ నేర్చుకోవడానికి యువత ప్రయత్నించాలని నేను కోరుతున్నాను" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# మొంథా తుపాన్.. అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం

జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**సోషల్ మీడియాను వాడుకోవాలి**

మచిలీపట్నం నుంచి కాకినాడ వరకు తుపాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుపాన్ ప్రభావంపై ఎప్పటికప్పుడు సమాచారం వేగంగా చేరవేయాలని, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.

**రంగంలోకి ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు**

తీర జిల్లాలలో ఇప్పటికే ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించామని వెల్లడించిన ముఖ్యమంత్రి.. తుపాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు సూచించారు.

**విద్యుత్, తాగునీటి సరఫరాకు అంతరాయం కలగవద్దు**రాష్ట్రవ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు.

తుఫాన్ తీవ్రతను బట్టి విద్యా సంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన పవర్ సా, క్రేన్‌లు, జేసీబీలు ప్రతీ సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు.

**ఎమర్జెన్సీ వాహనాలు సిద్ధం**

తుపాన్ రక్షణ చర్యలపై ఇప్పటివరకు 11 సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, అలాగే క్రేన్‌లు – పవర్ సాలు 757 అందుబాటులో ఉంచామని వెల్లడించారు.

**సముద్రంలోని పడవలను వెనక్కి పిలిపించాలి**

పంటనష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ–ఆర్టీజీ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈసారి మొంథా తుపాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని.. ప్రతీ శాఖ, ప్రతీ విభాగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

# ఈ ఉప ఎన్నికతో బీఆర్ఎస్ రాజకీయ సమాధి తప్పదు

పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా విధ్వంసానికి గురైందని ఆరోపించారు. "బీఆర్ఎస్ పాలన అంటేనే అవినీతి, అణచివేత. ఇప్పుడు ఆ పార్టీకి శాశ్వతంగా ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది. ఈ ఉపఎన్నికలో బీఆర్ఎస్‌ను పూర్తిగా తిప్పికొట్టాలి" అని ఆయన కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరాన్ని ఒక 'మినీ ఇండియా'గా తీర్చిదిద్దేందుకు అద్భుతమైన దార్శనికతతో పనిచేస్తున్నారని తుమ్మల ప్రశంసించారు. జూబ్లీహిల్స్ ఓటర్లు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఈ ప్రగతిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి" అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ స్థానికుడు కావడంతో ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలో రోడ్లు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఆయన గెలుపుతో ఈ ప్రాంత అభివృద్ధి వేగవంతం అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుపై మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా**

ఢిల్లీ పర్యటనలో ఉన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలపై ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని నమ్మకం ఉందన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 46 వేల మంది చిన్నారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. పార్టీలో మంత్రుల మధ్య విభేదాలపై వస్తున్న వార్తలను ప్రస్తావిస్తూ, అది ముగిసిన అధ్యాయమని పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులను పార్టీ అధిష్టానం నిశితంగా గమనిస్తోంది. కొందరు ఎమ్మెల్యేలకు డీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. ముఖ్యంగా మొదట్నుంచీ కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కుటుంబాలకు తగిన అవకాశాలు వస్తాయి. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేదు. రాజకీయాలు కేవలం ఎన్నికల వరకు మాత్రమే ఉండాలని, ఆ తర్వాత కలిసికట్టుగా రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడాలి.

# బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. తొలి దశ ఎన్నికల కోసం 40 మంది స్టార్ క్యాంపెయినర్లతో కూడిన జాబితాను ఆదివారం విడుదల చేసింది. ఈ జాబితాలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలకు చోటు కల్పించింది. పార్టీ తరపున ప్రచారం చేయనున్న ప్రముఖులలో కన్హయ్య కుమార్, స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్ (రాజేష్ రంజన్) కూడా ఉన్నారు. వీరితో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, భూపేష్ బఘేల్, సచిన్ పైలట్, రణ్‌దీప్ సుర్జేవాలా, సయ్యద్ నసీర్ హుస్సేన్ వంటి కీలక నేతలు బిహార్‌లో ప్రచారం నిర్వహించనున్నారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, దిగ్విజయ్ సింగ్, అధిర్ రంజన్ చౌదరి, మీరా కుమార్, తారిఖ్ అన్వర్ కూడా ఈ జాబితాలో ఉన్నారు. బీహార్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి కృష్ణ అల్లవారపు, పీసీసీ అధ్యక్షుడు రాజేష్ రామ్, సీనియర్ నేతలు గౌరవ్ గొగోయ్, మహమ్మద్ జావేద్, అఖిలేశ్ ప్రసాద్ సింగ్ వంటి స్థానిక నేతలకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు భాగస్వాములుగా ఉన్న 'ఇండియా' కూటమి, తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

# కవిత పాదయాత్ర వెనుక బిగ్ రీజన్.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు తెలంగాణ జాగృతి తరపున జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజాక్షేత్రంలోకి వెళుతున్నారు.
పాదయాత్ర ద్వారా ప్రజలకు చేరువ కావాలని ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ సమాజంలో జాగృతి తీసుకురావడంతో పాటు తెలంగాణ జాగృతి సంస్థను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం దిశగా కవిత చేస్తున్న పాదయాత్ర వెనుక బిగ్ రీజన్, బడా ప్లాన్ ఉందని ప్రస్తుతం రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజా క్షేత్రంలో చరిష్మా కోల్పోయిన బీఆర్ఎస్**

రాజకీయాలలో కవితను తక్కువగా అంచనా వేయలేమని, కెసిఆర్ రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న కవిత రాజకీయంగా ఎదగడానికి పాదయాత్రను ఎంచుకోవడం ఒక కీలక అడుగు అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో గత ఎన్నికలలో ఓటమిపాలైన బీఆర్ఎస్, ఆ తరువాత అనేక రాజకీయ పరిణామాలతో కుదేలైంది. అప్పటినుంచి ఇప్పటివరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్నప్పటికీ పెద్దగా ప్రజాక్షేత్రంలో మాత్రం, ప్రజా సమస్యల కోసం పోరాటం చేసే పార్టీగా పేరు తెచ్చుకోలేకపోయింది.

**తెలంగాణ జాగృతి పేరు మీద కవిత రాజకీయం**

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం కావడం, కేటీఆర్ పార్టీని బలోపేతం చేయడానికి సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకొని ముందుకు వెళ్లలేకపోవడం వంటి కారణాలు తెలంగాణ సమాజంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాభవాన్ని బాగా తగ్గించాయి.
ఈ సమయంలో బీఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వచ్చి తెలంగాణ జాగృతి పేరు మీద రాజకీయాలు చేస్తున్న కవిత పాదయాత్ర చేసి ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని నిర్ణయించుకోవడం కీలకంగా మారింది.

**ప్రజా క్షేత్రంలో పాదయాత్ర.. జనం బాట పేరుతో కవిత**

ప్రజల సమస్యల కోసం పోరాటం చేయాలని, తెలంగాణ ప్రజలలో ప్రస్తుత పాలకుల వైఫల్యాల పైన జాగృతిని తీసుకురావాలని ప్రయత్నం చేయడం తెలంగాణ వ్యాప్తంగా ప్రజల దృష్టిని ఒక్కసారిగా కవిత పైకి మళ్ళించింది. ఇది కవిత రాజకీయ ఎదుగుదలకు ఈ పాదయాత్ర భూమిక అవుతుంది అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

**పాదయాత్ర చేస్తే ముఖ్యమంత్రి అవుతారా? చర్చ**

ఇక ఇదే సమయంలో గతంలో పాదయాత్రలు చేసిన వారంతా ముఖ్యమంత్రులు అయ్యారు అన్న చర్చ కూడా సాగుతుంది. ఈ క్రమంలోనే కవిత కొడితే ఏనుగు కుంభస్థలాన్ని కొట్టాలి అన్న చందంగా పాదయాత్ర చేసి భవిష్యత్తులో ముఖ్యమంత్రి కావాలి అన్న సంకల్పంతో ఇప్పటి నుంచే వడివడిగా అడుగులు వేస్తుంది అన్న అభిప్రాయం కూడా కొందరిలో వ్యక్తమవుతుంది.

**కవిత పాదయాత్ర వెనుక బిగ్ రీజన్స్ ఇవే**

పాదయాత్ర ద్వారా ప్రజలకు తన పట్ల ఉన్న ఆదరణ ఏ విధంగా ఉందో తెలుసుకోవడం, తెలంగాణ జాగృతిని బలోపేతం చేయడం, అన్ని జిల్లాలలోనూ తనతో కలిసి వచ్చే వాళ్ళు ఎవరు అనేది అంచనా వేసుకోవడానికి కవిత ఈ పాదయాత్రను ఉపయోగిస్తుందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా కేటీఆర్ కంటే వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్న కవిత పాదయాత్ర ఆమెను రాజకీయంగా ఎటువైపు కి తీసుకు వెళ తుంది అనేది వేచి చూడాల్సిందే.

## బీఆర్ఎస్‌కు మళ్లీ గుర్తుల గుబులు

కారును పోలిన సింబల్స్ పలు స్వతంత్ర అభ్యర్థులకు, చిన్న పార్టీలకు కేటాయించడం ఆ పార్టీని కలవరపెడుతోంది. ముఖ్యంగా రోడ్ రోలర్, చపాతీ మేకర్ వంటి గుర్తులు తమ ఓట్లను గల్లంతు చేస్తాయనే భయం బీఆర్ఎస్ నాయకుల్లో ఉంది.
గతంలో జరిగిన చాలా ఎన్నికల్లో కారు గుర్తును పోలిన సింబల్స్ కారణంగా వృద్ధ ఓటర్లు, దృష్టిలోపం ఉన్నవారు తికమకపడి తప్పుడు గుర్తుకు ఓటు వేశారని, దానివల్ల తమకు నష్టం జరిగిందని బీఆర్ఎస్ నేతలు చాలా కాలంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే రోడ్ రోలర్, చపాతీ మేకర్, సోప్ బాక్స్, కెమెరా వంటి సింబల్స్‌ను రద్దు చేయాలని గతంలో ఈసీకి విజ్ఞప్తి కూడా చేశారు. కానీ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాజాగా కేటాయించిన గుర్తుల్లో మళ్లీ అవే సింబల్స్ కనిపించడంతో బీఆర్ఎస్ టెన్షన్ రెట్టింపైంది. బ్యాలెట్ పేపర్‌లో గుర్తుల స్థానాలను పరిశీలిస్తే బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి (కమలం) మొదటి స్థానం, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు (హస్తం) రెండో స్థానం, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌కు (కారు) మూడో స్థానం కేటాయించారు. అయితే ఇదే ఈవీఎం యూనిట్‌లో కారు గుర్తుకు దగ్గరగా ఉండే ఇతర సింబల్స్ ఉన్నాయి. 5వ నంబర్‌లో సోప్ డిష్, 9వ నంబర్‌లో చపాతీ రోలర్, 13వ నంబర్‌లో రోడ్ రోలర్, 21వ నంబర్‌లో కెమెరా వంటి గుర్తులు ఉన్నాయి.
సాధారణంగా ఒక బ్యాలెట్ యూనిట్‌పై నోటాతో సహా 16 పేర్లు ఉంటాయి. అంటే, మొదటి ఈవీఎం యూనిట్‌లోనే బీఆర్ఎస్ కారు గుర్తుతో పాటు దాన్ని పోలిన గుర్తులు ఉండటం వలన ఓటర్ల గందరగోళం పెరిగే అవకాశం ఉంది. ఈ గుర్తుల గండం నుంచి బీఆర్ఎస్ ఈ ఉప ఎన్నికలో ఎలా బయటపడుతుందో అనేది ఆసక్తికరంగా మారింది.

## మనసు మార్చుకున్న వైసీపీ

అమరావతి (ప్రశ్న న్యూస్) బంగాళాఖాతంలో 'మొంథా' తుపాను కారణంగా వైసీపీ తన రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలను వాయిదా వేసింది. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అక్టోబర్ 28న తలపెట్టిన నిరసన ర్యాలీలను నవంబర్ 4వ తేదీన నిర్వహించనున్నట్లు పార్టీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నేపథ్యంలో, తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విజ్ఞప్తి చేశారు. సహాయక, పునరావాస కార్యక్రమాల్లో స్థానిక ప్రజలకు అండగా నిలవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లకు ఆయన పిలుపునిచ్చారు.
మరోవైపు, తుపాను ముంచుకొస్తున్న వేళ రైతుల సంక్షేమం విషయంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోర నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు, కర్నూలు, ఒంగోలు జిల్లాల్లో భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నా, ప్రభుత్వం నుంచి కనీస హెచ్చరికలు గానీ, నివారణ చర్యలు గానీ లేవని ఆయన విమర్శించారు. వరి నాట్లు వేసిన తర్వాత మార్కెట్‌లో తీవ్రమైన యూరియా కొరత ఏర్పడిందని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో ఆకస్మిక వర్షాలకు పంట కొట్టుకుపోతుంటే రైతులు నిస్సహాయంగా చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక్క నెల్లూరు జిల్లాలోనే 2 లక్షల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లింది. కర్నూలు, ఒంగోలు పరిసర ప్రాంతాల్లో మరో లక్ష ఎకరాల పంట నీట మునిగింది. అసలు రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నారా లేదా రైతులకు జరుగుతున్న నష్టం ఆయనకు తెలుసా?" అని కాకాణి ప్రశ్నించారు.
ఇప్పటికే మామిడి, పత్తి రైతులు భారీగా నష్టపోయారని, తాజా వర్షాలతో అదనంగా మరో 50,000 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. మొక్కజొన్న రైతులకు ఎకరాకు రూ. 12,000 వరకు నష్టం వాటిల్లిందని, కృష్ణా, గోదావరి డెల్టా రైతులు తుపానుతో తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇంత నష్టం జరుగుతున్నా ప్రభుత్వం నుంచి పరిహారంపై ఎలాంటి ప్రకటన లేదని మండిపడ్డారు. "చంద్రబాబుకు రైతుల గురించి తెలియదు, వ్యవసాయం అంటే విలువ లేదు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయంపై ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదు" అని కాకాణి ఆరోపించారు. "జగన్ హయాంలో యూరియా కొరత అనే మాటే లేదు. కానీ నేటి టీడీపీ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిన రైతు భరోసా కేంద్రాలను (ఆర్బీకే) ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేసింది. ఇన్‌పుట్ సబ్సిడీలను విస్మరించి, వ్యవసాయ శాఖను దళారులకు అడ్డాగా మార్చేసింది" అని ఆయన తీవ్ర విమర్శలు చేశారు.

## డీఎన్ఏ ఆధారంగా 8 మృతదేహాల అప్పగింత

పర్యవేక్షించారు. మరణ ధ్రువీకరణ పత్రాలను కూడా కుటుంబాలకు అందించారు. ఆ మృతదేహాలను వారి స్వస్థలాలకు చేర్చేందుకు అవసరమైన అంబులెన్స్‌లను అధికారులు ఏర్పాటు చేశారు.

**మరో మృతదేహం గుర్తింపు ప్రక్రియ పెండింగ్**

ప్రమాదంలో ట్రావెల్స్ బస్సులోని ప్రయాణికుల్లో మొత్తం 19 మంది సజీవ దహనం కాగా, 18 మృతదేహాలను అప్పగించారు. మరో గుర్తు తెలియని మృతదేహం గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మరో గుర్తు తెలియని మృతదేహానికి సంబంధించి తమ తండ్రి కనిపించడం లేదంటూ చిత్తూరు నుంచి ఒక వ్యక్తి వచ్చారు. వారి నుంచి శాంపిల్స్ సేకరించి డీఎన్ఏ టెస్టుల నివేదిక ఆధారంగా మృతదేహాన్ని అప్పగిస్తామని తెలిపారు.

**బస్సు డ్రైవర్ మద్యం సేవించలేదు**

ప్రమాదానికి గల కారణాలపై నెలకొన్న అనుమానాలపై ఎస్పీ విక్రాంత్ పాటిల్ స్పందించారు. ఈ ప్రమాదంపై జరిగిన విచారణలో భాగంగా వచ్చిన నివేదిక వివరాలను వెల్లడించారు. ప్రమాద సమయంలో బస్సు డ్రైవర్ మద్యం సేవించలేదని నివేదికలో తేలినట్లు స్పష్టం చేశారు. రోడ్డు మీద అదివరకే పల్సర్ బైక్ పడిపోవడం, అది గుర్తించకుండా ట్రావెల్స్ బస్సు దూసుకెళ్లడంతో నిప్పురవ్వలు రావడం, మంటలు వ్యాపించి నిమిషాల్లో బస్సు కాలి బూడిదైందని తెలిపారు. కొందరు బస్సు అద్దాలు పగలగొట్టి కిటికీ నుంచి కిందకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు.

## మద్యం తాగి బస్సు నడిపే డ్రైవర్లు టెర్రరిస్టులతో సమానం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర వి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదం తెలుగు రాష్ట్రాల్లో విషాదం నింపింది. ఈ దుర్ఘటనపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్, సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ తీవ్రంగా స్పందించారు. ఈ ప్రమాదానికి కారణమైన నిర్లక్ష్యంపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసేవాళ్లు టెర్రరిస్టులేనని వ్యాఖ్యానించారు.

**ఒక్కరి నిర్లక్ష్యం 20 మంది ప్రాణాలను బలి తీసుకుంది!**

కేవలం ఒక్కరి నిర్లక్ష్యం కారణంగా ఏకంగా 20 మంది అమాయక ప్రజల ప్రాణాలు బలి కావాల్సి వచ్చిందని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారితో పాటు, వారి కుటుంబాలు అనుభవిస్తున్న మానసిక క్షోభ గురించి ఆయన ప్రస్తావించారు. మద్యం మత్తులో డ్రైవ్ చేసేవాళ్లు మానవ బాంబులు అని ఘాటుగా స్పందించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి, ఇతరుల ప్రాణాలను తీసేవారిని ఉద్దేశించి సజ్జనార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మద్యం మత్తులో వాహనాలతో రోడ్డుపైకి వచ్చి అమాయకుల ప్రాణాలను పొట్టనబెట్టుకునే వాళ్ళు టెర్రరిస్టులు, మానవ బాంబులు కాక ఇంకేమవుతారు, చెప్పండి? అని ఆయన ప్రశ్నించారు. మీ జల్సా కోసం ఇతరుల ప్రాణాలు తీస్తారా? మీ సరదా, జల్సా కోసం ఇతరుల ప్రాణాలను తీసే హక్కు మీకు ఎవరిచ్చారు? అని ప్రశ్నించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల సంభవించే నష్టాన్ని, దాని వెనుక ఉన్న సామాజిక బాధ్యతారాహిత్యాన్ని సజ్జనార్ ఎత్తి చూపారు.

**సమాజంలోని టెర్రరిస్టుల పట్ల అప్రమత్తంగా ఉండండి**

మద్యం సేవించి డ్రైవ్ చేసే వారిని సమాజంలో మన చుట్టే తిరిగే టెర్రరిస్టులు, మానవ బాంబులుగా అభివర్ణించిన సజ్జనార్ ప్రజలు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇలాంటి వారి కదలికలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అనుమానం వచ్చిన వెంటనే డయల్ 100 కి గానీ, లేదా స్థానిక పోలీసులకు గానీ సమాచారం ఇవ్వాలని కోరారు. చూస్తూ చూస్తూ వాళ్ళను ఇలాగే వదిలేస్తే రోడ్డు మీదకు వచ్చి ఎంతో మందిని చంపేస్తారు. వారిని మాకెందుకులే అని వదిలేస్తే చాలా ప్రాణ నష్టం జరుగుతుంది కనుక ఇలాంటివి నివారించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంత అవసరమో సజ్జనార్ స్పష్టం చేశారు.

**శుక్రవారం తెల్లవారుజామున విషాదం..**

శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో వీ కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైంది. పల్సర్ బైకును ఈడ్చుకెళ్లడంతో మంటలు చెలరేగి బస్సులోని 19 మంది సజీవ దహనమైన విషయం తెలిసిందే. కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు–చెట్లమల్లాపురం మధ్యలో ఈ విషాదం చోటుచేసుకుంది. చనిపోయిన వారిలో 13 మంది యువతీ యువకులే ఉన్నారు. డీఎన్ఏ పరీక్షలు చేసిన అనంతరం మృతదేహాలను ఆయా కుటుంబాలకు అప్పగిస్తున్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సోమవారం 27 అక్టోబర్2025

# ఆదివాసీ ఉద్యమాల సూర్యుడు కొమురం భీం..!!

**- భీం జయంతి సందర్భంగా ఘన నివాళులు..**





జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 26: అడవి బిడ్డల హక్కులకోసం అలుపెరగని పోరాటం చేసిన ఆదివాసీ ఉద్యమాల సూర్యుడు కొమురం భీం 124వ జయంతి ఉత్సవాలా సందర్భంగా మండల కేంద్రంలోని పాపకొల్లు సర్కిల్ నందు ఆదివారం జూలూరుపాడు మండల ఆదివాసీ కమిటీ సభ్యులు కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీం పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ కొమురం భీమ్ అంటే మహావీరుడు. అతనికి భయం ఏ మాత్రం లేదు. నిజాం నవాబులను మూడు చెరువుల నీళ్ళు తాపించిన అడవి బిడ్డ. తుపాకీ గుండ్లకు ఎదురు నిలిచి పోరాడిన పోరాట యోధుడు. నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య తిరుగుబాటు చేసిన యుద్ధ నిపుణుడు. జల్, జంగల్, జమీన్ కోసం నిజాం నవాబును ఎదురించిన ధైర్యశాలి. అతడి గెరిల్లా పోరాటాలను చూసి హడలి పోయినది నిజాం ప్రభుత్వం. ఈ ఆదివాసీ పోరు గడ్డను దాస్య శృంఖలాల నుండి విముక్తి చేసి అమరుడైన ఆదివాసీ ఉద్యమాల సూర్యుడు కొమురం భీమ్ అని. తెలంగాణలో కొమురం భీం జీవితం అతనితత్వం ఆయన నినాదం ఈ గిరిజనుల పోరాటానికి శాశ్వత చిహ్నం నిలిచిందని ఆయన మాటల్లో జల్,జంగిల్, జమీన్ అనే మాటలు గిరిజనుల హక్కుల స్వాభిమానాన్ని ప్రతిబింబిస్తాయని అన్నారు. 1991 అక్టోబర్ 22న అదిలాబాద్ జిల్లా ప్రస్తుత కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సంకేపల్లి గ్రామంలో గొండు తెగకు చెందిన తండ్రి కొమరం చిన్ను తల్లి సోంబాయి దంపతులకు కొమురం భీమ్ జన్మించాడని అతని బాల్యం పేదరిక సామాజిక అన్యాయంతో నిండిదనితన కుటుంబం ఇతర గిరిజనులు నిరంతర అణిచివేతకు గురవుతుండగా భీమ్ ఈ అసహ్యామైన పరిస్థితుల్ని ఎదుర్కొనసాగాడు. నిజాం పాలనలో అడవి అధికారులు జమీందారులు గిరిజనులపై తీవ్ర పీడన కొనసాగించారని అధికారుల వలన తండ్రి మరణం భీమ మనసులో తిరుగుబాటు ఆవేశాన్ని రగిలించి అక్కడి నుండి ఆయన ప్రజా పోరాటం ప్రారంభమైందని. కొమురం భీం బ్రిటిష్ వారిపై పోరాడిన రోజులను గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆదివాసి కమిటీ సభ్యులు సిద్దిబోయిన మోహన్ బాబు, కాలంకాల నరసరావు, సిద్ధిబోయిన పుల్లారావు, సిద్ధిబోయిన రామ్మూర్తి, ఈరప రామారావు, బచ్చుల అశోక్, మందేరకాల నాగరాజు. యువకులు పాల్గొన్నారు.ద

## శాత్రాజుపల్లి మాదిగ సంక్షేమ సంఘం ఎన్నికలు పూర్తి

**అధ్యక్షుడిగా : గుడిసె శంకర్ ఎన్నిక**



వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్నా7 సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపల్ లో విలీన గ్రామమైన శాత్రాజుపల్లిలో ఆదివారం మాదిగ సంక్షేమ సంఘం ఎన్నికలు ఉత్సాహంగా జరిగాయి. అధ్యక్ష పదవికి నలుగురు అభ్యర్థులు పోటీ పడగా, గుడిసె శంకర్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా గుడిసె దాసు, ప్రధాన కార్యదర్శిగా బండ మహేందర్, కోశాధికారిగా గుడిసె నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా మల్లారం తిరుపతి ఎన్నికయ్యారు.
ఎన్నికల ప్రక్రియను గుడిసె క్రాంతి,గుడిసె అనిల్ కుమార్, మోకెనపల్లి తిరుపతి, లింగంపల్లి దిలీప్ లు పర్యవేక్షించారు. ఎన్నికైన అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులను వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం,మాజీ అధ్యక్షుడు గుడిసె మనోజ్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

### అపరాజిత దేవిని దర్శించుకున్న మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ పట్టణంలోని జమ్మికుంట అపరజిత దేవిని దర్శించుకున్న మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు తదుపరి అపరాజిత ఆలయ ప్రధాన అర్చకులు వారి పేరు మీద ప్రత్యేక పూజలు చేసి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆలయం ప్రధాన అర్చకులు వారిని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని మెదక్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ ను ఆశీర్వదించారు.

# అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ యాదవ్





**నియామక పత్రం అందజేసిన జిల్లాధ్యక్షులు : ఏ.టి. యాదవ్**

**గత కొంతకాలంగా సంఘానికి మహేందర్ యాదవ్ అందిస్తున్న సేవలు హర్షణీయం - ఏ.టి. యాదవ్**

**యాదవ సామాజిక వర్గం ఐక్యత - అభివృద్ధి కోసం నిరంతర కృషి - మహేందర్ యాదవ్**

సిరిసిల్ల / వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు ఏ.టి. యాదవ్ ఆదివారం వేములవాడ పట్టణానికి చెందిన బత్తుల మహేందర్ యాదవ్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఏ.టి. యాదవ్ మాట్లాడుతూ "మహేందర్ యాదవ్ చాలా కాలంగా సంఘానికి అంకితభావంతో సేవలు అందించడం హర్షణీయం,యువ నాయకుడిగా యాదవ సమాజ అభివృద్ధికి కృషి చేస్తారని విశ్వసిస్తున్నాం," అని తెలిపారు. అనంతరం నియమిత ప్రధాన కార్యదర్శి బత్తుల మహేందర్ యాదవ్ మాట్లాడుతూ "సంఘం నాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. యాదవ సమాజ ఐక్యత,అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు,సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలి.**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, సబ్ స్టేషన్ లో పలు రికార్డులను పరిశీలించారు. ధాన్యం సేకరణ తీరును, మాశ్చరైజేషన్ను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ ఏ విధంగా సరఫరా అవుతుందో ఎన్ని గంటలు రైతులకు అందిస్తున్నారు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,కేంద్రాల దగ్గర రైతులు ధాన్యాన్ని ఆరబెడుతున్నారని అందులో మాయిచ్చరైన ధాన్యానికి టోకెన్ అందిస్తున్నామని తెలిపారు. టోకెన్ అందించడంతోపాటు మిల్లులకు కూడా ట్యాగింగ్ ఇచ్చేస్తున్నామన్నారు. ధాన్యం సరఫరాకు వాహనాలన్నీ సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు బిల్లులు త్వరగా చెల్లించేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రైతులు దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలని వెల్లడించారు. నిరంతర నాణ్యమైన ఉచిత విద్యుత్ రైతులకు అందాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లపై రేగోడ్ పోలీస్ ల ఉక్కు పాదం

**యువకులు పేకాట మోజులో పడి, కుటుంబాలను విచ్ఛిన్నం చేయద్దు.**

**అల్లాదుర్గ్ సీఐ శ్రీమతి. రేణుక రెడ్డి**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కొండాపూర్ గ్రామ శివారు లో ఒక షెడ్డులో రేగోడ్ పోలీసులు జరిపిన రైడ్ లో పటాన్ చేరు కు చెందిన నందు మరియు లవ్య,రోహిత్ లు హైదరాబాద్ , పటాన్ చేరు, శంకర్పల్లి, జనవాడ, చేవెళ్ల ,అల్వాల్ ప్రాంతంలో నివసిస్తున్న కొందరు యువకులను పేకాట ఆడించగ వారిని పట్టుకొని ఇక్కడ పేకాట ఆడుతున్న 19 మంది యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది ఇట్టి కేసులో నగదును 2,19,000/- సెల్ ఫోన్లు , కారు ,ఆటో బైక్ అన్నిటిని స్వాధీన పరచుకుని కోర్టులో డిపాజిట్ చేయడం జరుగుతుంది. మెదక్ జిల్లాలో ఎక్కడ పేకాట ఆడిన గట్టి చర్యలు తీసుకోబడును అని జిల్లా ఎస్పీ కూడా చెప్పడం జరిగింది. పేకాట ఆడుకోవడానికి సహకరించిన స్థలమిచ్చిన వ్యక్తులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుంది అట్టి ప్రదేశాన్ని ఆర్డిఓ అనుమతి తీసుకుని సీజ్ చేయడం కూడా జరుగుతుంది. యువకులు పేకాట మోజులో పడి, కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారు అని యువకులందరూ క్రమశిక్షణతో మెలగాలని సిఐ రేణుక రెడ్డి తెలపడం జరిగింది. రేగోడ్ మండలం మరియు ఆల్లాదుర్గ్ సర్కిల్ పరిసరాలలో జూదం ఆడే యువకులపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించరు.

# బొల్లారం గ్రామంలో ఐకెపి సెంటర్ ప్రారంభం





**రైతు సంక్షేమం దిశగా మరో ముందడుగు %-% చైర్మన్ : రొండి రాజు**

**రైతు సేవలకు అగ్రస్థానంలో వ్యవసాయ అధికారి వినీత - మాజీ సర్పంచ్ మల్లేశం ఘన సన్మానం**

వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలం, బొల్లారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్‌ను వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ తహసీల్దార్,రూరల్ మండల వ్యవసాయ అధికారి వినీత,వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్, రూరల్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఆదిల్ పాషా, మాజీ సర్పంచ్ ఇరువాల మల్లేశం, మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కైలాసం, శ్రీనివాస్ గౌడ్, దశరథం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండల వ్యవసాయ అధికారి వినీతను బొల్లారం గ్రామ మాజీ సర్పంచ్ ఇరువాల మల్లేశం శాలువాతో ఘనంగా సన్మానించారు. రైతుల సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించడంలో, పంటల ఉత్పాదకత పెంపు దిశగా రైతులకు మార్గదర్శకత్వం వహిస్తున్న వినీత సేవలు ప్రశంసనీయమని మల్లేశం తెలిపారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మాట్లాడుతూ, "రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసింది. వీటి ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులోకి వస్తాయి. రైతు ఆదాయం పెరగడమే మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సోమవారం 27 అక్టోబర్2025

## కపిలవాయి దిలీప్ కుమార్ కార్నర్ మీటింగ్ ను జయప్రదం చేయండి : కట్ట సతీశ్



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) ఎన్నికల హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తు రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ చేపట్టిన సామాజిక చైతన్య రథయాత్ర మంగళవారం కొత్తగూడెం చేరుకోనున్నట్టు రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుడుతు స్థానిక సంస్థల్లో బిసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు, తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికై 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ, నిరుద్యోగ భృతి బకాయిల చెల్లింపు, యువత రాజకీయంలోకి రావాలి తెలంగాణను ఏలుకోవాలనే లక్ష్యంతో రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ చేపట్టిన సామాజిక చైతన్య రథయాత్ర రేపు అనగా 28వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కర్నార్ మీటింగ్ ను విజయవంతం చేయాలని రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ పిలుపునిచ్చారు.

## నేడు ప్రజావాణి రద్దు: ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో (సోమవారం) ఈ నెల 27 వ తేదీన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే ఆడిటోరియంలో ఏ4 మద్యం దుకాణాల టెండర్ కు సంబంధించిన లక్కీ డ్రా ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు. జిల్లాలోని ప్రజలు గమనించాలన్నారు.

## రైతులు అధైర్య పడవద్దు

### తడిసిన ధాన్యాన్ని చివరిగింజ వరకు

### కొంటాము:ఫ్యాక్స్ చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి



ఎల్లారెడ్డి పేట ( ప్రశ్న న్యూస్)అకాల వర్షాలకు తడిసి ముద్దవుతున్న వరి ధాన్యాన్ని ఆరబెట్టిన తరువాత చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎల్లారెడ్డిపేట ఫ్యాక్స్ ఛైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి తెలిపారు. ఎల్లారెడ్డి పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోని కిషన్ దాస్ పేట, కోరుట్ల పేట కొనుగోలు కేంద్రాలలో వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని కృష్ణారెడ్డి సందర్శించారు. రెండు రోజులుగా బారీగా కురిసిన అకాల వర్షాల వల్ల వరి ధాన్యం తడిసిన రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం అని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహ రెడ్డి, రైతులుమేడిపల్లి భూపాల్, సడిమెల రాజం, గూడ పద్మా రెడ్డి, తాడ శ్రీనివాస్ రెడ్డి, సురభి వెంకట రామారావు, గూడూరి విభాకర్ రావు, రాజిరెడ్డి, బాధ రమేష్, సల్వాలా శ్రీనివాస్, సిరిసిల్ల దేవయ్య, దీటి నర్సయ్య, అల్లం నారాయణ, కటకం నారాయణ, దేవయ్య, నేవురి జగన్ రెడ్డి, మద్దుల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దొంగలతో పోరాడిన డీసీపీ చైతన్య ధైర్యం అమోఘం: డీజీపీ శివధర్‌రెడ్డి

### యశోదా ఆసుపత్రిలో డీసీపీని పరామర్శించిన డీజీపీ శివధర్‌రెడ్డి

### డీసీపీ ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడి

### చైతన్యకుమార్, గన్‌మ్యాన్ ధైర్యసాహసాలను కొనియాడిన డీజీపీ

### కత్తితో దాడి చేసిన దొంగపై ఆత్మరక్షణ కోసం కాల్పులు

### గాయపడిన దొంగ ఒమర్ అన్సారీకి కూడా చికిత్స

చాదర్‌ఘాట్‌లో సెల్‌ఫోన్ దొంగలను పట్టుకునే ప్రయత్నంలో గాయపడిన డీసీపీ చైతన్యకుమార్‌ను, ఆయన గన్‌మ్యాన్‌ను తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి పరామర్శించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్‌తో కలిసి సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రికి వెళ్లిన ఆయన, చికిత్స పొందుతున్న డీసీపీ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీసీపీ చైతన్యకుమార్‌తో మాట్లాడారు.ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడిన డీజీపీ శివధర్‌రెడ్డి, డీసీపీ చైతన్యకుమార్ ఆరోగ్యం నిలకడగా ఉందని, మెరుగుపడుతోందని తెలిపారు. "సోమవారం ఆయన్ను డిశ్చార్జ్ చేసే అవకాశం ఉంది. డీసీపీ చైతన్యకుమార్ ఒక ఆదర్శవంతమైన అధికారి. విధి నిర్వహణలో భాగంగా ఆయన చూపిన చొరవ, ధైర్యసాహసాలు ప్రశంసనీయం. దొంగ చేతిలో కత్తి ఉందని తెలిసినా వెనకడుగు వేయకుండా అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఆయనతో పాటు గన్‌మ్యాన్ కూడా అంతే ధైర్యాన్ని ప్రదర్శించారు. పోలీస్ శాఖ తరపున వారిద్దరినీ అభినందిస్తున్నాం" అని డీజీపీ పేర్కొన్నారు.హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్ ప్రాంతంలో సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న ఒమర్ అన్సారీ అనే వ్యక్తిని పట్టుకోవడానికి డీసీపీ చైతన్యకుమార్ స్వయంగా రంగంలోకి దిగారు. ఈ క్రమంలో నిందితుడు కత్తితో డీసీపీపై దాడికి యత్నించాడు. ఆత్మరక్షణ కోసం డీసీపీ కాల్పులు జరపగా, నిందితుడు గాయపడ్డాడు. ఈ ఘటనలో డీసీపీతో పాటు ఆయన గన్‌మ్యాన్‌కు కూడా స్వల్ప గాయాలయ్యాయి.గాయపడిన దొంగ ఒమర్ అన్సారీకి కూడా ఆసుపత్రిలో శస్త్రచికిత్స జరిగిందని, ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడని డీజీపీ తెలిపారు. చైతన్యకుమార్ వంటి అధికారుల వల్లే సమాజంలో భద్రతాభావం పెరుగుతుందని, వారి చర్యలు పోలీస్ బలగాలకు స్ఫూర్తినిస్తాయని శివధర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.

# బీసీలకు మంత్రి,పార్టీ పదవుల్లో 42 శాతం వాటా ఇవ్వాలి

### ప్రభుత్వం,వివిధ రాజకీయ పార్టీల నేతలకు విజ్ఞప్తి

### బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లాధ్యక్షులు : పొలాస నరేందర్



వేములవాడ (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా 57.36 శాతం ఉన్నప్పటికీ, ప్రభుత్వ మంత్రి వర్గంలో, నామినేటెడ్ పోస్టుల్లో, రాజకీయ పార్టీ పదవుల్లో బీసీలకు తగిన స్థానం ఇవ్వడంలో నిర్లక్ష్యం జరుగుతోందని ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కోర్టులు, కేంద్రం అడ్డంకులు కల్పిస్తున్నా, ప్రభుత్వ, పార్టీ పదవుల విషయంలో మాత్రం ఎటువంటి చట్టపరమైన అడ్డంకులు లేవని ఆయన అన్నారు.బీసీల జనాభా దామాషా ప్రకారం భవిష్యత్‌లో ప్రభుత్వం, అఖిలపక్షాలు, రాజకీయ పార్టీలు మంత్రి వర్గం, నామినేటెడ్, పార్టీ పదవుల్లో కనీసం 42 శాతం వాటా కేటాయించాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు.

2018లో పంచాయతీ రాజ్, పురపాలక చట్టాలను సవరిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినా, సుప్రీం కోర్టు పరిమితి కారణంగా స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు కాలేదని గుర్తుచేశారు. అయితే మంత్రి, నామినేటెడ్, పార్టీ పదవుల్లో అడ్డంకులు లేవని, ఈ అవకాశాన్ని ప్రభుత్వం వినియోగించి బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని నరేందర్ డిమాండ్ చేశారు.

# నేడే మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా

### జిల్లాలో A4 మద్యం దుకాణాలు మొత్తం 48

### గౌడ్ లకు 9, ఎస్సీలకు 5 కేటాయింపు

### ఐడీఓసీలో ఏర్పాట్లు

### జిల్లా ఎక్సైజ్ అధికారి : రాధాకృష్ణారెడ్డి



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న A4 మద్యం షాపుల లక్కీ డ్రా నేడు (సోమవారం) ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ సామాజిక వర్గానికి 9,ఎస్సీలకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలు పెట్టామని, దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1381 వచ్చాయని వెల్లడించారు.దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు లక్కీ డ్రాను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నేడు సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి తీయనున్నట్లు వివరించారు. డిసెంబర్ 01వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు.

# రోడ్లు మన హక్కు..గుంతలు కాదు







### గణేష్ నగర్ రోడ్డుపై గుంతల గందరగోళం

### ప్రజల ప్రాణాలతో చెలగాటం

### అడుగడుగునా అధికారుల నిర్లక్ష్యం

నిజాంబాద్ (ప్రశ్న న్యూస్)నిజామాబాద్ నగరంలోని గణేష్ నగర్ రహదారి ఇప్పుడు ప్రజలకు రహదారిగా కాకుండా"ప్రమాదాల పంట పొలం"గా మారిపోయింది. గంగస్థాన్ మెడికల్ గోదాం ప్రక్కగా వెళ్లే ఈ రోడ్, పగుళ్లతో, గుంతలతో నిండిపోయి ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టేస్తోంది. నడిరోడ్డులో పగిలిన పైపులు, కుంగిన మట్టి, పూడికలతో నిండిన గుంతలు ఇవన్నీ కలిపి రహదారి కంటే మురికి బురద కు పాయం లా కనిపిస్తోంది. ప్రతి రోజు వందలాది మంది ఈ మార్గంలో ప్రయాణం చేస్తుంటే, ద్విచక్ర వాహనదారులు మట్టిలో జారిపడి పడిపోవడం, చిన్నపిల్లలు, వృద్ధులు గుంతల్లో ఇరుక్కుపోవడం పరిపాటిగా మారింది.డ్రైనేజీ పనుల పేరుతో తవ్విన రోడ్లను కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా అలాగే వదిలేశాడు. ఎక్కడా ప్రమాద సూచిక బోర్డులు లేవు, ఎక్కడా భద్రతా ఏర్పాట్లు లేవు. వర్షం పడితే రహదారి అంతా జలమయం అయి గుంతలు కనిపించకుండా పోతాయి, దాంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు, ఇంజినీర్లకు, కాంట్రాక్టర్కి ఫిర్యాదులు చేసినా ఎవ్వరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "పనులు చేస్తే చాలు అని కాదు, నాణ్యతా ప్రమాణాలు పాటించాలి. పగుళ్లు పడేంత తక్కువ నాణ్యత గల రోడ్లు ఎందుకు వేస్తారు?" అంటూ ప్రజలు మండిపడుతున్నారు.గణేష్నగర్ రహదారిలోని ఈ పరిస్థితి కేవలం స్థానిక సమస్య కాదు ఇది నగర పాలన వైఫల్యానికి ప్రతీకగా మారింది.ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా రోడ్ల గుంతల వల్ల సుమారు 4,000 మంది వరకు మృత్యువాత పడుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. ఇది కేవలం గణాంకం కాదు ప్రాణాల కథ.నిజామాబాద్ ప్రజలు ఇప్పుడు ఒకే మాట చెబుతున్నారు.సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ తక్షణమే నాణ్యతా ప్రమాణాలతో రోడ్డును పునర్నిర్మించాలని, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.లేదంటే వచ్చే ఎలక్షన్ లో ఓటుతో బుద్ధి చెపుతామని స్థానికులు అంటున్నారు.

# భక్తులతో కిటికీలాడిన యాదగిరిగుట్ట







యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో స్వామి వారి ఆలయానికి భక్తులు విచ్చేశారు.దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది.ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం,ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం పట్టింది.ఆర్జిత సేవలు, నిత్యా పూజల్లో పాల్గొని భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు.భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి.నిత్యా కల్యాణం,లడ్డు ప్రసాదం కౌంటర్లు,సత్యనారాయణ స్వామి వ్రత మండపం,కొండక్రింద కల్యాణ కట్ట,పుష్కరిణి,వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి నెలకొంది.కార్తీక మాసం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు.కార్తీక దీపారాధన చేసుకుంటున్నారని ఆలయ సిబ్బంది తెలిపారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సోమవారం 27 అక్టోబర్2025

# యవ్వనాన్ని ప్రసాదించే దివ్యమైన ఔషదం..

# అన్ని వ్యాధులకూ ఒకే ఆన్సర్ అశ్వగంధ..

నేటి బిజీ లైఫ్‌లో మన శరీరం అనేక రకాల మానసిక, శారీరక ఒత్తిళ్లను ఎదుర్కొంటుంది. అటువంటి పరిస్థితిలో, మన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సవాళ్లతో పోరాడే శక్తిని మన శరీరానికి అందించే అశ్వగంధ ఒక సూపర్ ఫుడ్.
అశ్వగంధ శక్తి స్థాయిలను పెంచుతుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల అలసట, ఒత్తిడి, వ్యాధులతో పోరాడవచ్చు. ఆరోగ్యకరమైన జీవితం కోసం మీ ఆహారంలో అశ్వగంధను చేర్చుకోండి.
అశ్వగంధ అనేది చాలా సంవత్సరాలుగా ఉపయోగించబడుతున్న ఒక అద్భుతమైన మూలిక. ఇది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది.
అశ్వగంధ తీసుకోవడం వల్ల కలిగ్గి లాభాలు గురించి ఇక్కడ తెలుసుకుందాం.



అశ్వగంధను ఎలా ఉపయోగించాలి
అశ్వగంధ పొడి: మీరు ప్రతిరోజూ 1-2 గ్రాముల అశ్వగంధ పొడిని పాలలో కలిపి తీసుకోవచ్చు.
అశ్వగంధ కషాయం: అశ్వగంధ, దాల్చిన చెక్క, తులసిని నీటిలో మరిగించి కషాయాలను తయారు చేయండి.
అశ్వగంధ టీ: అశ్వగంధ పొడితో కూడిన టీ మార్కెట్‌లో సులభంగా దొరుకుతుంది.
అశ్వగంధ తైలం: అశ్వగంధ నూనెతో మర్దన చేయడం కూడా మేలు చేస్తుంది.
అశ్వగంధ పాలు: అశ్వగంధ పొడితో పాలను తినండి.
అశ్వగంధ మిఠాయి: మార్కెట్‌లో లభించే అశ్వగంధ మిఠాయిని తినండి.
అశ్వగంధ చాలా ప్రయోజనకరమైన మూలిక..
ఒత్తిడి ఉపశమనం: అశ్వగంధ ఒక సహజ అడాప్టోజెన్, ఇది శరీరం ఒత్తిడిని ఎదుర్కోవటానికి, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది.
బలం, శక్తి: ఇది శారీరక, మానసిక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది, తద్వారా అలసట, బలహీనతను నివారిస్తుంది.
ఇమ్యూనిటీ బూస్టర్: అశ్వగంధ రోగనిరోధక శక్తిని పెంచుతుంది, తద్వారా అంటువ్యాధులు, వ్యాధుల నుండి రక్షిస్తుంది.
హార్మోన్ బ్యాలెన్స్: అశ్వగంధ ముఖ్యంగా మహిళల్లో హార్మోన్ల అసమతుల్యతను సమతుల్యం చేస్తుంది.పురుషులలో టెస్టోస్టెరాన్‌ను పెంచుతుంది.
కీళ్ల నొప్పులు: ఇది కీళ్లలో వాపు, నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.



గుండె ఆరోగ్యం: అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.
నిద్రలేమి సమస్యకు.. మీరు నిద్రలేమితో ఇబ్బంది పడుతుంటే, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. ఇది ఒత్తిడిని తగ్గించి మంచి నిద్రను పొందేందుకు సహాయపడుతుంది. అశ్వగంధ పొడిని పాలలో కలిపి రాత్రి పడుకునే ముందు తాగండి.. ఇది మేలు చేస్తుంది.
కీళ్ల నొప్పుల సమస్యకు.. మీరు కీళ్ల నొప్పులు లేదా వాపులతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి.
రోగనిరోధక శక్తి పెంచేందుకు.. మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నప్పటికీ, మీరు తరచుగా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. దీనితో మీరు అనేక వ్యాధులను నివారించవచ్చు.

## జీడిపప్పు పాలు ఎప్పుడైనా తాగారా?


## దీనితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు..



**జీడీపప్పు పాలు తయారీ విధానం:** ముందుగా జీడిపప్పును పాన్‌లో వేసి దోరగా వేయించుకోవాలి. అవి చల్లారక మిక్సీ గిన్నెలో వేసుకుని తగనని నీళ్లు చేసుకుని మెత్తగా పేస్ట్‌లా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత దాన్ని మెత్తటి క్లాత్‌లో కి మార్చుకుని తగనన్ని నీళ్లు పోసుకుంటూ వడకట్టుకుంటే జీడిపప్పు పాలు రెడీ అయిపోతుంది. ఈ పాలన డైరీ పాలలానే టీ, కాఫీ, ఫుడ్ ప్రొడక్ట్స్ లో కూడా వాడుకోవచ్చని ఆహార నిపుణులుచెబుతున్నారు.అలాగేజీడిపప్పుపాలవల్లకలిగేఆహార ప్రయోజనాలను తెలుసుకుందాం.
**గుండె ఆరోగ్యం మెరుగు:** జీడిపప్పు పాలలో మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. అందువల్ల ఇది అద్భుతమైన గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. జీడిపప్పు పాలలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉంటుందని.. ఈ రెండూ గుండె జబ్బులను నివారించడంలో సాయం చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.
**బరువు తగ్గుదల:** జీడిపప్పు ఎక్కువగా తీసుకుంటే బరువు పెరుగుతారు. పరిమితంగా తింటే బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు.. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడే ప్రయోజనకరమైన కొవ్వులను ఇది అందిస్తుంది. అలాగే జీడిపప్పు పాలలో ఎల్-అర్జినైన్‌తో సహా మొక్కల ఆధారిత ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది వాస్కులర్ సర్క్యులేషన్, రియాక్టివిటీని మెరుగుపరుస్తుంది.
**కళ్లకు మంచిది:** జీడిపప్పు పాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ల ఆరోగ్యానికి మంచిది. ఇది కళ్ళలో ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్యులార్ దెబ్బతినకుండా నిరోధిస్తుంది. జీడిపప్పులో ఉండే జియాక్సంతిన్, లుటీన్ అనే యాంటీఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.
**మెరుగైన రోగనిరోధక శక్తి:** జీడిపప్పు పాలలో జింక్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కారణంగా.. జీడిపప్పు పాలు శరీరంలోని వాపు ప్రక్రియలను తగ్గిస్తుంది.
**ఎముకలకు బలం:** జీడిపప్పు పాలను రెగ్యులర్‌గా మీ డైట్‌లో చేర్చుకుంటే.. విటమిన్ కే లోపాన్ని నివారించవచ్చు. అలాగే, కాల్షియం వంటి ఇతర అవసరమైన పోషకాలతో జత చేసినప్పుడు, విటమిన్ కే ఎముక సాంద్రత నిర్వహణను ప్రోత్సహిస్తుంది. ఇది ధృడమైన ఎముకలకు దోహదపడుతుంది.

# ప్రతి అమ్మాయి 25 ఏళ్ల తర్వాత ఈ ఆహారాలు తప్పక తీసుకోవాలి.. లేదంటే మునుముందు ఆ సమస్యలు తప్పవు

ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి..
ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి స్థితిలో ఉంచడానికి, హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, ఎనర్జిటిక్‌గా ఉండటానికి పోషకాహారం తీసుకోవాలి. పీరియడ్స్, మూడ్ స్వింగ్స్ నుంచి కూడా రక్షిస్తుంది. అమ్మాయిల ఆరోగ్యం పదిలంగా కాపాడుకోవడానికి 25 ఏళ్ల తర్వాత ఏయే ఆహారం తీసుకోవాలో పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..
**ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు...** కార్బోహైడ్రేట్లు శక్తిని ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. స్త్రీలలో కండరాల కంటే కొవ్వు కణాలు ఎక్కువగా ఉంటాయి. దీని కారణంగానే వారు బరువు త్వరగా పెరుగుతారు. శారీరక శ్రమ చేసేవారిలో కొవ్వు వేగంగా పెరగదు. శరీరాన్ని శక్తివంతంగా ఉంచడానికి కాంప్లెక్స్ పిండి పదార్థాలు తీసుకోవాలి. కాంప్లెక్స్ పిండి పదార్థాలు తృణధాన్యాలు, వోట్స్, హెూల్ వీట్ పాస్తాలో సమృద్ధిగా ఉంటాయి.
**ఆరోగ్యకరమైన కొవ్వులు...** శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు కూడా అవసరం. అసంతృప్త కొవ్వు ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. సాల్మన్ ఫిష్, బాదం, వాల్‌నట్స్, ఇతర నట్స్, ఆలివ్ ఆయిల్, ఫిష్ ఆయిల్‌లో అసంతృప్త కొవ్వులు ఉంటాయి.
ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం వల్ల శరీరంలో సెరొటోనిన్ అనే హ్యాపీ హార్మోన్ స్థాయి పెరుగుతుంది. ఇది మనసు సంతోషంగా ఉండేలా చేస్తుంది. దీనితో పాటు రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఎముకల నొప్పిని నివారిస్తుంది.
**ఐరన్...** సాధారణంగా అమ్మాయిలలో పీరియడ్స్ కారణంగా ఐరన్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి వారు ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలి. బీట్‌రూట్, ఉసిరి, పాలకూర, దానిమ్మ వంటి వాటిల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.
**ఫైబర్..** ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సగానికి పైగా వ్యాధులు



జీర్ణక్రియ సరిగా జరగకపోవడం వల్లనే వస్తాయి. చాలా మంది పచ్చి కూరగాయలు లేదా సలాడ్ తినడం ఇష్టపడరు. అయితే మీ ఆరోగ్యం బాగుండాలంటే పచ్చి కూరగాయలను తప్పకుండా తినండి. ఆడపిల్లల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన ఫైబర్ వీటిలో చాలా ఉంటాయి.

# మైండ్ చురుగ్గా ఉండేందుకు అద్భుతమైన ప్రాణాయామం..

ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి.. వర్షం కారణంగా వాతావరణం మళ్లీ మారిపోయింది. వర్షాకాలం వచ్చినప్పుడల్లా చాలా మందిలో మూడ్ మారిపోతుంది. చాలా మందికి ఈ సమయంలో పనిలో నీరసంగా, సోమరితనంగా అనిపిస్తుంది. ఈ కాలంలో ప్రజల కార్యకలాపాలు తగ్గుతాయి. అలాంటప్పుడు మిమ్మల్ని మీరు చురుకుగా ఉంచుకోవడం చాలా కష్టం. శారీరక శ్రమ లేకపోవడం కూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో కొన్ని సాధారణ ప్రాణాయామం మీరు చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. మిమ్మల్ని చురుకుగా ఉంచే రెండు ప్రాణాయామ భంగిమల గురించి తెలుసుకోండి.



**ఈ ప్రాణాయామాలు సోమరితనం నుండి బయటపడటానికి సహాయపడతాయి:**నాడిశోధన ప్రాణాయామ: ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి మీరు మీ వెన్నెముక నిటారుగా,. భుజాలు సడలించి పద్మాసన స్థితిలో కూర్చోండి. ఇప్పుడు మీ కుడి బొటన వేలితో మీ కుడి ముక్కు రంధ్రాన్ని మూసివేసి, ఎడమ ముక్కు రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత కుడి నాసికా రంధ్రం ద్వారా నిదానంగా శ్వాస వదలాలి. అప్పుడు మీ కుడి చేతి ఉంగరపు వేలితో మీ ఎడమ ముక్కు రంధ్రాన్ని మూసివేసి, కుడి నాసికా రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. అలాగే ఎడమ నాసికా రంధ్రం ద్వారా ఊపిరి పీల్చుకోండి. ఈ ప్రాణాయామం 4 నుండి 5 నిమిషాలు చేయండి. ఇది సోమరితనం నుంచి బయటపడటానికి సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. శ్వాసను సులభతరం చేయడానికి మరియు శరీరానికి శక్తినివ్వడానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి కూడా సహాయపడుతుంది. అలాగే ఈ ప్రాణాయామం అలసటను తగ్గించి శరీరాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి పద్మాసన స్థితిలో కూర్చుని ఆపై మీకు నచ్చిన భంగిమలో మీ చేతులను మీ మోకాళ్లపై ఉంచండి. ఇప్పుడు లోతైన శ్వాస తీసుకోండి. నెమ్మదిగా ఊపిరి పీల్చుకోండి. దీన్ని కనీసం 20 నుంచి 30 సార్లు రిపీట్ చేయండి. ఈ ప్రాణాయామం మీ సోమరితనాన్ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇలా క్రమం తప్పకుండా ప్రాణాయామం, యోగాభ్యాసం చేయడం వల్ల సోమరితనం తొలగిపోవడమే

# ఈ రకమైన చాక్లెట్ తింటే..

# మెదడు, గుండె ఆరోగ్యంగా పని చేస్తాయి!!



కొంత మందికి చాక్లెట్స్ అంటే చాలా ఇష్టం. చిన్న వారి నుంచి పెద్ద వారి వరకూ చాక్లెట్లను ఇష్టంగా తింటారు. కొంత మంది అయితే అదే పనిగా తింటూంటారు. కానీ ఏదైనా అతిగా అయితే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అలాగే చాక్లెట్స్ కూడా మితంగా తినొచ్చు. కానీ మరీ ఎక్కువగా తినకూడదు. దీంతో ఎక్కువగా నోటి, దంత సమస్యలు తలెత్తుతాయి. కానీ వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్.క్రమం తప్పకుండా ఒక చిన్న ముక్క డార్క్ చాక్లెట్ తింటే.. ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. డార్క్ చాక్లెట్ లో కూడా మనకు మంచి చేసే పోషకాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీ యాక్సిడెంట్లు, ఖనిజాలు శరీరానికి ఎంతో హెల్ప్ చేస్తాయి. అయితే ఈ డార్క్ చాక్లెట్ ను ఎలా తీసుకోవాలి? ఏ విధంగా తీసుకుంటే మనల్ని రక్షిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.
**మెదడు ఆరోగ్యం:**టీ, కాఫీలతో ఇలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటున్నారా.. అయితే మీకు ఈ జబ్బులు రావడం గ్యారెంటీ! డార్క్ చాక్లెట్ తినడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు.. మెదడు చురుకుగా పని చేస్తుంది. ఈ చాక్లెట్ లో ఉండే ఫ్లవనాయిడ్స్ మెదడు ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. మెదడు కణాలు దెబ్బతినకుండా చూస్తాయి.
**డయాబెటీస్ కంట్రోల్ లోకి వస్తుంది:**అదేంటి చాక్లెట్ తీపి కదా.. తింటే డయాబెటీస్ పెరుగుతుంది అని అనుకుంటున్నారా. అయితే డార్క్ చాక్లెట్ మాత్రం.. రక్తంలోని షుగర్ స్థాయిలను తగ్గిస్తుంది. అలాగే తరచూ తింటూ ఉంటే టైప్-2 డయాబెటీస్ రాకుండా బాగా వర్క్ అవుతుందని అంటున్నారు నిపుణులు. చర్మానికి రక్షణగా:డార్క్ చాక్లెట్ చర్మ రక్షణకు చాలా బాగా పని చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు.. స్కిన్ హెల్దీగా ఉండేలా చూస్తుంది. అలాగే డార్క్ చాక్లెట్ తినడం ఇష్టం లేని వారు ఫేస్ ప్యాక్ గా కూడా వేసుకోవచ్చు. ఇలా చేస్తే ముఖంపై ఉన్న మృత కణాలు తొలగిపోతాయి. అలాగే ఇందులో అధికంగా ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి కనుక.. యూవీ కిరణాల నుంచి కూడా చర్మాన్ని రక్షిస్తుంది.
**మూడ్ ని మార్చుతుంది:**ఒక్కోసారి మనకు చాలా ఆందోళనకు గురి అవుతూ ఉంటాయి. వర్క్ టెన్షన్ లేదా ఇంట్లోని ఇబ్బందుల కారణంగా సతమతమవుతూ ఉంటాయి. మనసు చిక్కాకుగా అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో డార్క్ చాక్లెట్ తింటే తేలికగా అనిపిస్తుంది. ఈ చాక్లెట్ ఎండార్ఫిన్స్ ఉత్పత్తిని చేస్తాయి. వీటి కారణంగా వెంటనే మూడ్ మారి, యాక్టీవ్ గా అవుతారు.
**గుండె ఆరోగ్యంగా ఉంటుంది:** డార్క్ చాక్లెట్ తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. దీని వల్ల రక్త పోటు వచ్చే రిస్క్ తగ్గుతుంది. అలాగే రక్త నాళాలు మెరుగ్గా పని చేస్తాయి. క్రమం తప్పకుండా డార్క్ చాక్లెట్ ను ఓ చిన్న ముక్క తింటే గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సోమవారం 27 అక్టోబర్2025

# టాలీవుడ్ సినిమాలంటే.. రేట్లు 4 కోట్లకు పైనే!



బాలీవుడ్ భామలు ఈ మధ్యకాలంలో సౌత్ సినిమాలలో కూడా నటించడానికి రెడీ అవుతున్నారు. సీతారామం సినిమాతో మృణాల్ ఠాకూర్ ఒక్కసారిగా పాన్ ఇండియా లెవల్ లో పాపులర్ అయ్యింది. ఈ బ్యూటీ సీతారామంకి ముందు బాలీవుడ్ లో హీరోయిన్ గా వరుస ప్రాజెక్ట్స్ చేస్తూ వచ్చింది. ఇక ఆర్ఆర్ఆర్ సినిమాలో అలియా భట్ హీరోయిన్ గా నటించింది. అలాగే సాహో సినిమాలో శ్రద్ధా కపూర్ హీరోయిన్ గా నటించింది. అలాగే సాహో సినిమాలో శ్రద్ధా కపూర్ ఇంటరెస్టింగ్ రోల్ లో లీడ్ గా నటించింది. అలాగే ప్రాజెక్ట్ కెలో దీపికా పదుకునే దిశా పటాని హీరోయిన్స్ గా నటించారు.

ఇక శంకర్ రామ్ చరణ్ కాంబో మూవీలో కియరా అద్వానీ హీరోయిన్ గా నటిస్తుంది. ఇక ఎన్టీఆర్ 30 కోసం కూడా జాన్వీ కపూర్ ని హీరోయిన్ గా ఎంపిక చేసినట్లు తెలుస్తుంది. ఇలా బాలీవుడ్ భామలు అందరూ కూడా మన స్టార్ హీరోల పాన్ ఇండియా సినిమాలలో భాగం అవుతున్నారు. ఒకప్పుడు సౌత్ సినిమాలు కేవలం కమర్షియల్ ఫార్మాట్ లో హీరో బేస్ గా ఉంటాయని బాలీవుడ్ భామలు అంత ఆసక్తి చూపించేవారు కాదు. అయితే మన సినిమా ఎప్పుడైతే పాన్ ఇండియా లెవల్ లో సత్తా చాటుతుందో అప్పటి నుంచి వారి దృక్పథం కూడా మారింది. దీంతో తెలుగు సినిమాలకి గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. అయితే రెమ్యునరేషన్ కూడా ఈ భామలు గట్టిగానే డిమాండ్ చేస్తున్నట్లుగా తెలుస్తుంది. ఆర్ఆర్ఆర్ సినిమా కోసం తక్కువ కాల్స్ షీట్స్ అయినా ఐదు కోట్ల రెమ్యునరేషన్ అలియా భట్ తీసుకుందని టాక్. ఇక జాన్వీ కపూర్ కూడా తారక్ మూవీ కోసం ఐదు కోట్లు డిమాండ్ చేసిందని తెలుస్తుంది. అయితే నిర్మాత నాలుగు ఇవ్వడానికి ఒకే చెప్పాడని టాక్. ఇక కియరా అద్వానీ నాలుగు కోట్లు చార్జ్ చేసిందని తెలుస్తుంది. ఆదిపురుష్ మూవీ కోసం కృతి సనన్ నాలుగు కోట్లు చార్జ్ చేసింది. ఇక ప్రాజెక్ట్ కె కోసం దిశా పటాని 5 కోట్లు తీసుకుంటూ ఉండగా దీపికా పదుకునే తన ఇమేజ్ ని దృష్టిలో పెట్టుకొని ఏకంగా 18 కోట్లు చార్జ్ చేసిందని తెలుస్తుంది. అంత పెద్ద మొత్తం ఇవ్వడానికి నిర్మాత రెడీ అయ్యి ఆ ఇద్దరు హీరోయిన్స్ ని ఖరారు చేసినట్లు టాక్.

# నా కోరిక కోసం ఆ పనులు అస్సలు చేయను



కొంతమంది హీరోయిన్లు సినిమా కోసం ఏం చేయడానికైనా సై అంటారు. కానీ కొందరు మాత్రం ఎలాంటి పాత్రలు చేయాలి? ఎంతవరకు గ్లామర్ రోల్స్ చేయొచ్చు? ఎక్స్‌పోజింగ్ ఎంత వరకు చేయొచ్చనే విషయంలో చాలా క్లారిటీగా ఉంటారు. ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ కూడా తన పాత్ర విషయంలో, ఎక్స్‌పోజింగ్ విషయంలో కొన్ని రూల్స్ ఉన్నాయంటున్నారు. ఎవరు చెప్పినా, ఎంత ప్రెజర్ ఉన్నా తాను చేయని పనులు కొన్ని ఉన్నాయని నిధి అగర్వాల్ రీసెంట్ గా క్లారిటీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ హీరోగా వస్తోన్న హరి హర వీరమల్లు సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించారు. ఏఎం జ్యోతికృష్ణ దర్శకత్వంలో వస్తోన్న వీరమల్లు జులై 24న రిలీజ్ కానుండగా, చిత్ర ప్రమోషన్స్ లో నిధి అగర్వాల్ చాలా యాక్టివ్ గా పాల్గొంటున్నారు. సమంత అన్నారు, కానీ రష్మిక మొదలెట్టేసిందిగా! ఈ సినిమా కోసం ఐదేళ్ల పాటూ కష్టపడిన నిధి అగర్వాల్ వీరమల్లులో పంచమి పాత్ర కోసం భరత నాట్యం, గుర్రపు స్వారీలో స్పెషల్ ట్రైనింగ్ కూడా తీసుకున్నారు. సినిమాలోకి కీలక సన్నివేశం భరతనాట్యం నేపథ్యంలో ఉంటుందని, వీరమల్లులో తన క్యారెక్టర్‌కు ఎవరూ ఊహించని ట్విస్ట్ కూడా ఉందని చెప్పిన నిధి, తనకు మాస్ హీరోయిన్ అవాలని కోరికగా ఉందని తెలిపారు. మాస్ ఇమేజ్ రావాలంటే బికినీ, లిప్ లాక్, ఇంటిమేట్ సీన్స్ చేయాల్సి ఉంటుంది కదా అని యాంకర్ అడగ్గా, దానికి నిధి చాలా సింపుల్ గా, స్ట్రాంగ్ గా సమాధానమిచ్చారు. అలాంటివన్నీ తాను చేయనని, తన లిమిట్స్ తనకు తెలుసుని, తన పేరెంట్స్ తో కలిసి చూడలేని సీన్స్ లో తాను నటించనని, అలాంటి సీన్స్ చేయకపోయినా మాస్ హీరోయిన్ అవొచ్చని, మంచి కథలను ఎంచుకుని కష్టపడి పని చేయడానికి ప్రయత్నిస్తానని నిధి పేర్కొన్నారు.

# అందాల ఐషా సైకిల్ రైడ్



ప్రేక్షకులకు రామ్ చరణ్ తో కలిసి చిరుత సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ నేహా శర్మ. తెలుగు ప్రేక్షకులకు రామ్ చరణ్ తో కలిసి చిరుత సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ నేహా శర్మ. మొదటి సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ టాలీవుడ్ లో ఆఫర్లు వచ్చాయి. కానీ అవి పెద్దగా ఆడక పోవడంతో తక్కువ సమయంలోనే టాలీవుడ్ కి నేహా శర్మ దూరం అయింది. అయినా ఏమాత్రం నిరుత్సాహం వ్యక్తం చేయకుండా సినిమా ఇండస్ట్రీలో ప్రయత్నాలు చేస్తూనే వచ్చింది. హిందీలో నేహా శర్మ కి పలు సినిమాల్లో నటించే అవకాశాలు దక్కాయి. ఇప్పటికీ హిందీలో నేహా శర్మ సినిమాలు, సిరీస్ లకు సంబంధించిన షూటింగ్స్ జరుగుతున్నాయి. సన్నీలియోన్‌తో ప్రభుదేవా 'పెట్టా రాప్' గిలిగింతలే నేహా శర్మ ఇండస్ట్రీలో స్టార్ గా కొనసాగుతున్న ఈ సమయంలో ఆమె సోదరి ఐషా శర్మ బాలీవుడ్ లో అడుగు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పటికే సోషల్ మీడియా ద్వారా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ బాలీవుడ్ వారి దృష్టిని తనవైపుకు తిప్పుకుంది. ఇప్పటికే ఈ అమ్మడి అందం కు పలు సినిమా ఆఫర్లు వచ్చి ఉంటాయి. కానీ మంచి సినిమాలు చేయాలనే ఉద్దేశ్యంతో వాటిని కాదన్నట్లుగా తెలుస్తోంది. మొత్తానికి ఐషా సోషల్ మీడియాలో రెగ్యులర్ గా చేసే అందాల ఆరబోత ఫోటోలు, ఆమె షేర్ చేసే వీడియోలు నెట్టింట వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా మరోసారి ఐషా అందమైన ఫోటోలతో వైరల్ అయింది. %ూశ్రీంశీ =ఘుం% – మంగళవారం–2.. సీక్వెల్ కాదట.. రెగ్యులర్ గా ఐషా శర్మ స్కిన్ షో చేస్తూనే ఉంటుంది. అయితే ఎప్పుడు ఆమె అందాలు చూపించిన కొత్తగా చూపించే ప్రయత్నం చేస్తుంది. ఈసారి అందమైన ఐషా క్లీ వేజ్ షో చేస్తూ సైకిల్ రైడ్ చేయడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పెద్ద టోపీ ధరించి అందాలను చూపిస్తూ ఉన్న ఐషా ఫోటోలను చూస్తూ చూపు తిప్పుకోలేక పోతున్నామని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ముఖ్యంగా ఐషా ముందుకు వంగి సైకిల్ ను పట్టుకుంటే భలే అందంగా ఉందని, క్లీ వేజ్ షో అదుర్స్ అన్నట్లుగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# రకుల్ ప్రీత్ సింగ్.. ఎద అందాలతో స్టన్నింగ్



టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న అందాల భామ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడు ప్రస్తుతం బాలీవుడ్ లోకి వెళ్లి అక్కడ వరుస సినిమాలలో అవకాశాలు సొంతం చేసుకుంటుంది. యంగ్ హీరోలతో పాటు అక్షయ్ కుమార్ లాంటి స్టార్స్ కి కూడా జోడీగా నటిస్తుంది. గత ఏడాది రకుల్ ప్రీత్ సింగ్ నుంచి ఏకంగా నాలుగు హిందీ సినిమాలు ప్రేక్షకుల ముందుకి వచ్చాయి. అయితే నాలుగు సినిమాలు కమర్షియల్ గా ఫెయిల్ అయ్యాయి.

అయినా కూడా బాలీవుడ్ లో రకుల్ ప్రీత్ సింగ్ జాకీ బాగ్నాని అనే నిర్మాత నటుడుతో రిలేషన్ లో ఉండటం వలన అతని ప్రొడక్షన్ నుంచి వస్తున్న అన్ని సినిమాలలో రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్ గా ఉంటుంది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ ప్రస్తుతం సౌత్ లో ఇండియన్ 2 మూవీతో పాటు మరో తమిళ్ చిత్రంలో నటిస్తుంది. తెలుగు దర్శకులు అయితే రకుల్ ప్రీత్ సింగ్ ని పూర్తిగా పక్కన పెట్టేసారు. ప్రస్తుతం అగ్ర దర్శకులు అందరూ కూడా పాన్ ఇండియా కథలపైనే దృష్టి పెట్టారు.

దీంతో వారందరూ రకుల్ ప్రీత్ సింగ్ కంటే బెటర్ ఛాయస్ గా స్టార్ హీరోయిన్స్ వైపు చూస్తున్నారు . బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ కి కూడా ఓ ఐదు కోట్ల వరకు రెమ్యునరేషన్ ఇస్తే వారే వస్తారు. అలాగే రష్మిక మృణాల్ ఠాకూర్ లాంటి స్టార్స్ కూడా ఉండనే ఉన్నారు. ఈ నేపథ్యంలో తెలుగు నుంచి రకుల్ కి ఆఫర్స్ తగ్గాయని తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఈ అమ్మడు బాలీవుడ్ లోకి వెళ్ళిన తర్వాత ఎక్కువగా హాట్ ఫోటోషూట్ లు చేస్తుంది. ఈ ఫోటోషూట్ లని సోషల్ మీడియాలో కూడా షేర్ చేస్తుంది. దీంతో వాటికి లక్షల్లో లైక్స్ వస్తున్నాయి. తాజాగా ఈ బ్యూటీ గ్రీన్ కలర్ డ్రెస్ లో ఎద అందాలు కనిపించే విధంగా ఫోటోలకి ఫోజులు ఇచ్చింది.ఇప్పుడు ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# ఉన్నంతలో ఆ ఇద్దరు హీరోలే బెస్ట్





మొదటి క్వార్టర్ లో వాల్తేరు వీరయ్య– వీరసింహారెడ్డి ఘనమైన ఆరంభాన్నివ్వగా.. రైటర్ పద్మభూషణ్ లాంటి చిన్న సినిమా విజయం సాధించడం తెలుగు చిత్రసీమకు పెద్ద బలం. ధనుష్ సార్ కి క్రిటిక్స్ ప్రశంసలతో పాటు ఆదరణ దక్కుతోంది.కిరణ్ అబ్బవరం వినరో భాగ్యము విష్ణు కథ యావరేజ్ వసూళ్లను సాధిస్తోంది. బెదురులంక – సీ.ఎస్.ఐ సనాతన్– బలగం– ఇన్ కార్ (సర్వైవల్ డ్రామా) ఇవే గాక మరిన్ని సినిమాలు విడుదలకు రావాల్సి ఉండగా.. ఇన్ని సినిమాల నడుమ నాగ శౌర్య 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి' క్రేజీగా రిలీజ్ కానుంది.శౌర్య– శ్రీనివాస్ అవసరాల కాంబినేషన్ మూవీ కావడంతో దీనిపై ఆసక్తి నెలకొంది. ఎప్పటిలానే స్వీయ రచన – దర్శకత్వంలో అవసరాలు ఈ సినిమాని రొమాంటిక్ లవ్ ఎంటర్ టైనర్ జానర్ లో తెరకెక్కించనున్నారు. దాసరి ప్రొడక్షన్స్ – పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. సినిమా విడుదల కానుంది.

వినరో భాగ్యము విష్ణు కథ – సార్ చిత్రాలు ఇప్పటికీ థియేటర్లలో ఆడుతున్నా వాటికి చెక్ పెట్టేందుకు ఇప్పట్లో సరైన భారీ చిత్రం వేరొకటి లేదు. ఫలానా అమ్మాయి విడుదలకు వస్తే అప్పుడు ఆ క్రేజ్ ఆడియెన్ డైవర్షన్ కి కారణమవ్వొచ్చు.బెదురులంక తో కార్తికేయ..%జూ×% సనాతన్ తో ఆది సాయికుమార్ తమ లక్ చెక్ చేసుకోవాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఇవి రెండూ మార్చి ప్రథమార్థంలో విడుదలకు రానున్నాయి. ఆ తర్వాత మార్చిలోనే వరుణ్ తేజ్ – ప్రవీణ్ సత్తారు కాంబినేషన్ మూవీ 'గాండీవధారి అర్జున' విడుదలకు సిద్ధమవుతోందన్న టాక్ ఉంది. కానీ దీనిపై సరైన అప్ డేట్ రాలేదింకా. హీరో దర్శకుడు ఇద్దరూ క్రేజున్న వారు యాక్షన్ థ్రిల్లర్ తో వస్తున్నారు కాబట్టి ఆడియెన్ చూపు అటు మరలుతుందనడంలో సందేహం లేదు. నేచురల్ స్టార్ నాని దసరా – భూతద్దం భాస్కర నారాయణ చిత్రాలు మార్చి చివరిలో విడుదల కానుండడం ఆసక్తికరం. అలా ఫిబ్రవరి సెకండాఫ్ తో పాటు మార్చి ఆద్యంతం సినిమాలు బ్యాక్ టు బ్యాక్ థియేటర్లకు వస్తాయి. కానీ ఇవన్నీ మిడ్ రేంజ్ హీరోల సినిమాలు. స్టార్ స్టడ్ సినిమాలేవీ బరిలో లేకపోవడం గమనార్హం.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సోమవారం 27 అక్టోబర్ 2025

# ఒంటి చేత్తో దేశాలను పాలిస్తున్న మహిళా నాయకులు వీళ్లే..!



తొమ్మిది నెలలలో ఓ బిడ్డకు ప్రాణంపోయగల శక్తి స్త్రీకి ఉంది. కానీ, చట్టసభలలో ఆమె ప్రాతినిధ్యానికి ఉద్దేశించిన బిల్లు మాత్రం మూడు దశాబ్దాలు గడిచినా చట్టరూపం దాల్చలేదు. మొత్తానికి గ్రహణం వీడింది. లోక్‌సభ ఆమోదం పొందింది. అయినా, మహిళ పాలన మనకు కొత్తేం కాదు. తరాలుగా తన నాయకత్వ ప్రతిభను నిరూపించుకుంటూనే ఉన్నదామె. స్వాతంత్ర్యం తర్వాత ఏర్పడిన మొట్టమొదటి క్యాబినెట్‌లో మంత్రిగా కొలువైన అమృత కౌర్ నుంచి ఇప్పటి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వరకు చాలామంది మగువలు దేశానికి ప్రాతినిధ్యంవహించారు. ఇక విశ్వ మహిళలు ఇందిరాగాంధీ, మార్గరెట్ థాచర్, అంగ్‌సాన్ సూకీ, బెనజీర్ భుట్టో తమదైన ముద్రతో అంతర్జాతీయ సమాజాన్ని ప్రభావితం చేశారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళా దేశాధ్యక్షులను కూడా తలుచుకుని తీరాలి. %పాకిస్తాన్ నుంచి విడివడిన దేశం. ఛాందసం ఒకవైపు, మిలటరీ ప్రాబల్యం మరోవైపు.. అధికార పీఠం పీకనొక్కే ప్రయత్నం చేస్తున్న సందర్భం. ఈ సవాళ్లను తట్టుకుంటూనే 15 ఏళ్లుగా బంగ్లాదేశ్‌ను పాలిస్తున్న షేక్ హసీనాను తల్చుకుంటే చాలు, మహిళల నాయకత్వ సామర్థ్యం పట్ల మన అనుమానాలన్నీ పటాపంచలైపోతాయి. మిలటరీ తిరుగుబాటులో బంగ్లాదేశ్ జాతిపితగా భావించే తండ్రి ముజిబుర్ రెహమాన్‌ను, తల్లిని, కొడుకును, ముగ్గురు సోదరులను కోల్పోయింది. అయినా నిబ్బరంగా రాజకీయాల్లోకి దిగి, తండ్రి వారసత్వాన్ని చాటుకున్నది. తిరుగుబాట్లను తట్టుకుని తిరుగులేని నాయకురాలిగా నిలిచింది. ఆమెకు దీటుగా నిలిచింది కూడా మరో మహిళే.. ఖలీదా జియా! సమర్థ ప్రధానిగా దేశాన్ని గాడిన పెడుతున్నారు హసీనా.

**తాయ్ ఇంగ్ వెన్**

తైవాన్.. ఒక అతిచిన్న దేశం. ప్రచ్ఛన్న యుద్ధంలో, ప్రపంచశక్తుల అహంకారంతో నలిగిపోయిన ప్రాంతం. అయినా ఆ సంక్షోభాల మధ్య నిలదొక్కుకోవడమే కాకుండా ధనిక దేశంగా మారింది. ఈ మార్పును విశ్లేషకులు 'తైవాన్ మిరకిల్' గా పేర్కొంటారు. పక్కనే ఉన్న చైనా ఎప్పుడెప్పుడు తైవాన్‌ను ఆక్రమిద్దామా అని ఎదురుచూస్తూ ఉంటుంది. ఓ పసికూన ప్రపంచశక్తిని ఎదుర్కొని నిలబడి, ముందుకు సాగడం వెనుక ఆ దేశాధ్యక్షురాలు తాయ్ ఇంగ్ వెన్ ఉన్నారు. ఆమె తండ్రి ఓ ఆటో షాప్ యజమాని. తొమ్మిది మంది పిల్లల మధ్య సాధారణ జీవితం గడిపింది. అంచెలంచెలుగా ఎదుగుతూ, ఈ స్థాయికి చేరుకున్నది. దేశ అభివృద్ధిని వేగవంతం చేస్తూ, చైనా కవ్వింపులను నేర్పుగా ఎదుర్కొంటూ, అంతర్జాతీయ సమాజంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ%ొా% ప్రపంచంలోని ప్రతిభావంతులైన నాయకుల జాబితాలో చోటు సంపాదించుకున్నది. వారసత్వంతోనే మహిళలు రాజకీయాల్లో విజయం సాధిస్తారనే అపోహను పటాపంచలు చేసింది.

**ఎలిజబెత్ బోన్**

ప్రపంచ యుద్ధం తర్వాత ఫ్రాన్స్ కనీవినీ ఎరుగని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కొవిడ్ దెబ్బకైతే, నిలదొక్కుకోలేకపోయింది. ఈ విలాసదేశాన్ని ఇప్పుడు పేదరికం, నిరుద్యోగం అవహించాయి. ఈ నేపథ్యంలో దేశ ప్రధాని పదవిని చేపట్టిన ఎలిజబెత్ మీదే అందరి ఆశలూ! ఎలిజబెత్‌కు పదకొండేండ్లు ఉన్నప్పుడు.. ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ప్రభుత్వ సంరక్షణలో పెరిగింది ఎలిజబెత్. బాగా చదువుకుని ప్రభుత్వ అధికారిగా పాలనకు దగ్గరైంది.

ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఐదేళ్లలోనే ప్రధాని పదవి చేపట్టింది. పరిపాలన దక్షతతో.. దేశపరిస్థితులను చక్కదిద్దుతూనే, మైనారిటీ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నది. మహిళా నాయకులు ఆర్థిక, రాజకీయ సంక్షోభాల్ని నిలువరించలేరనేవాదనను కొట్టిపారేస్తున్నది ఎలిజబెత్.

**జార్జియా మెలోని**

2022లో ఫోర్బ్స్ పత్రిక 'ప్రపంచంలోనే అత్యంత శక్తివంతులైన మహిళలు' పేరుతో ఓ జాబితాను విడుదల చేసింది. అందులో తొలి పది స్థానాల్లో చోటు దక్కించుకున్న ఏకైక ప్రధాని జార్జియా మెలోని. ఇటలీ నేత. మహిళలు రాజకీయాల్లోకి అనుకోకుండా వస్తారే కానీ, ఆ రంగాన్ని ఉద్దేశపూర్వకంగా ఎంచుకోరు అనే అభిప్రాయాన్ని కొట్టిపారేసే కెరీర్ తనది. కౌమారం నుంచే ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటున్నది. 2022లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. 'ఎవరిని నేతగా ఎంచుకోవాలి?' అనే విషయం మీద రోజుల తరబడి తర్జనభర్జన కొనసాగింది. దాన్ని దాటుకుని ప్రధాని పీఠాన్ని అందుకున్నది జార్జియా. కొవిడ్, అక్రమ వలసలు, డ్రగ్స్ లాంటి సమస్యల పట్ల కఠినమైన వైఖరి ప్రదర్శించింది. భారత్ సహా ఎన్నో దేశాలతో మంచి సంబంధాలు కొనసాగించింది. ఇటలీ తొలి మహిళా ప్రధాని కూడా జార్జియానే!

**ఆనా బ్రన్‌బిక్**

ఓ చిన్న దేశం. ప్రపంచ రాజకీయాలను ఎదుర్కొని ముందుకు సాగడమే కష్టం. అందులోనూ చుట్టూ ఎన్నో వివాదాలు. ఇదీ సెర్బియా పరిస్థితి. వేల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ దేశం తన సరిహద్దుల్లోని కొసావా, బోస్నియా సమస్యలతో నలిగిపోతున్నది. వాటికి తోడు అటు అమెరికా, ఇటు రష్యా.. ఈ రెండూ కూడా సెర్బియా తమకే మద్దతు ఇవ్వాలని ఆశిస్తుంటాయి. ఇక కొవిడ్ ఓ కొత్త తలపోటు. ఈ నేపథ్యంలో తొలి మహిళా ప్రధానిగా గెలిచారు ఆనా. అంతేకాదు! స్వలింగ సంపర్కురాలిగా ప్రకటించుకొన్న అతికొద్ది మంది నాయకులలో తనూ ఒకరు. 2017లో పదవిని చేపట్టిన ఆనా ఎన్నో సంక్షోభాల నుంచి దేశాన్ని గట్టెక్కించారు. పార్టీ చేతిలో కీలుబొమ్మ అని ఎగతాళి చేసినా.. వ్యక్తిగతంగా, పాలనాపరంగా లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నారు.

**సాహ్లె వర్క్ జూడ్**

ఆఫ్రికా.. ఆదిమ మానవుడి పుట్టిల్లు అని చెబుతారు. కానీ ఆధునిక ప్రపంచంలో నిలదొక్కుకోలేకపోయింది. అణచివేత, బానిసత్వంతో చీకటి ఖండంగా మారింది. పేదరికం, నిరక్షరాస్యత లాంటి సమస్యలు ఎలాగూ ఉన్నాయి. వాటికి తోడు అనేక అంతర్గత అలజడులు ఆఫ్రికా దేశాలను అతలాకుతలం చేస్తున్నాయి. అలాంటి ఓ గడ్డ.. ఇథియోపియా. ఆ దేశ అధ్యక్షురాలు వర్క్ జూడ్. 35 ఏళ్ల క్రితం రాయబారిగా మొదలైన ఆమె రాజకీయ ప్రయాణం, 2018లో ఆ దేశ తొలి మహిళా అధ్యక్షురాలి స్థాయికి చేరుకుంది. నిర్ణయాల విషయంలో ఎంత కఠినంగా ఉంటుందో, మానవతలో అంత ఉదారంగా వ్యవహరిస్తుందని సాహ్లెకు పేరు. వేల మంది ఖైదీలకు క్షమాభిక్ష పెట్టడమే ఇందుకు ఉదాహరణ. 'మహిళల గురించి నేను మరీ ఎక్కువగా మాట్లాడుతున్నా అనుకుంటున్నారేమో ఇది ఆరంభం మాత్రమే' అంటూ తన ఆశయాన్ని స్పష్టం చేస్తారు వర్క్ జూడ్.

**ఆరంభమే..**

.. వీళ్లు మాత్రమే కాదు. ఐస్‌లాండ్, డెన్మార్క్, జార్జియా, స్లొవేకియా, గ్రీస్, టాంజానియా, హంగేరీ లాంటి దేశాలకూ మహిళలే సారథ్యం వహిస్తున్నారు. పాలనలో ఎవరికీ తీసిపోమని నిరూపిస్తున్నారు. పౌరులను కన్నబిడ్డల్లా తీర్చిదిద్దగలమని, దేశాన్ని ఇంటిలా చక్కదిద్దగలమని చేతల్లో చాటుతున్నారు ఈ నారీ నేతలు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఈ నమ్మకానికి కొనసాగింపు.

# మూగ బంధం







రోడ్డుమీద ఏ ప్రమాదమో జరిగి, తోటి మనుషులకు రక్తమోడుతున్నా తమదారిన తాము వెళ్లే రోజులివి. ఇక, జంతువులకు దిక్కెవరు? మహ్మద్ సుమ మాత్రం.. ఎక్కడ ఏ మూగ జీవికి ఇబ్బంది కలిగినా వెంటనే బయల్దేరి వచ్చేస్తారు. ఎక్కడ ఏ వన్యప్రాణిని అంగడి సరుకులా విక్రయిస్తున్నారని సమాచారం అందినా.. క్షణాల్లో వాలిపోతారు. నోరులేని జీవాలకు బాసటగా నిలుస్తారు. అధికారుల సహకారంతో అక్రమారుల ఆట కట్టిస్తారు.

మహబూబాబాద్‌లోని జగన్ కాలనీ సుమ చిరునామా. కన్నవారు మహ్మద్ సుభాని, సలీమ. ఇద్దరూ సమాజ సేవకులే. 'సృష్టిలోని ప్రతి ప్రాణికి మనిషితో సమానంగా జీవించే హకు ఉందని, వాటి స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒకరిదని నా తల్లిదండ్రులు తరచూ చెప్పేవారు. ఆ మాటలే నన్ను ఇటువైపు నడిపించాయి' అంటారామె. దిక్కులేని పిల్లికూనలు, గాలిపటం మాంజా తగిలి రెకలు విరిగిన రామ చిలుకలు, కుకల బారినపడిన గుడ్ల గూబలు, విద్యుదాఘాతానికి గురైన పావురాలు, రోడ్డు ప్రమాదంలో నడుము విరిగిన ఆవులు.. ఇలా ప్రమాదంలో ఉన్న ప్రతి జీవీ ఆమెకు ఆత్మబంధువే. పశు వైద్యుల సాయంతో చికిత్స అందించడంతో పాటు అవి పూర్తిగా కోలుకునే వరకూ ఆశ్రయం ఇస్తారు.

వన్యప్రాణుల విక్రయాలను నిలువరించి అక్రమారులను అటవీశాఖ అధికారులకు అప్పజెప్పిన సందర్భాలూ అనేకం. విదేశీ వలస పక్షులను, జల్మా జాతి పక్షులను, నక్షత్ర తాబేళ్లను కాపాడి వరంగల్ నగరంలోని వన విజ్ఞాన కేంద్రానికి తరలించిన ఘటనలూ ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సంచార పశు వైద్యశాల(1962) గురించీ విస్తృతంగా ప్రచారం చేస్తారు సుమ. ఆ చొరవలో భాగంగా మండల పరిధిలోని 21 గ్రామాలలో పాదయాత్ర చేపట్టారు. సుమ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవంనాడు ఘనంగా సన్మానించింది.

# హిందీ చందనం!



పిల్లల కోసం పెద్దలు కథలు రాయడం ఎంత కష్టమో. పిల్లల కోసం పెద్దలు ఆ కథలు చదవడం కూడా అంతే కష్టం. అయితే, ఇష్టం ఉంటే ఏదీ కష్టం కాదని అంటున్నారు గజ్వేల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయిని డాక్టర్ సిరిసిల్ల చందన. పిల్లల పాఠాల కోసం కథలు చదువుతూ.. చివరికి ఆ కథలపైనే పరిశోధన చేసి డాక్టరేట్ సాధించారామె. హిందీ బాలసాహిత్యంపై తెలంగాణలో జరిగిన తొలి పరిశోధన ఇది. సాధనమున పనులు సమకూరు ధరలోన అన్న మాటను నిజం చేసిన చందన కథ ఇది..చిన్నప్పటి నుంచీ సాహిత్యం అంటే ఇష్టం. హిందీ కథల పుస్తకాలు, కామిక్స్ బాగా చదివేదాన్ని. నాన్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో వారెంట్ ఆఫీసర్‌గా పని చేసేవారు. తరచూ ట్రాన్స్‌ఫర్స్ ఉండేవి. బదిలీ ఉత్తర్వులు వచ్చిన ప్రతిసారీ ఊళ్లు మారేవాళ్లం. ఎంత దూరంలో ఉన్నా సరే.. తరచూ మా సొంతూరు సిరిసిల్లకు వచ్చేవాళ్లం. దీంతో రైలు ప్రయాణాలు ఎక్కువగా ఉండేవి. అదీ రెండుమూడు రోజుల సుదీర్ఘ యాత్రలే. రైల్వే స్టేషన్‌కు వెళ్లగానే నాన్న మమ్మల్ని బుక్ స్టాల్‌కు తీసుకుపోయేవారు. నాకు, అన్నయ్యకు, తమ్ముడికి ఇష్టమైన కామిక్ బుక్స్ కొనిచ్చేవారు. అలా మా రైలు ప్రయాణం.. చందమామ, విక్రమ్ బేతాళ్, సూపర్ మ్యాన్ సిరీస్, సరిత, ఫెమినా తదితర పత్రికలతో హుషారుగా సాగిపోయేది.

**హిందీ ప్రేమ..**

బెంగళూరులోని కేంద్రీయ విద్యాలయలో చదువుతున్నప్పుడు హిందీ టీచర్ ప్రేమా సింగ్‌తో మంచి అనుబంధం ఉండేది. ఆమె పాఠం చెప్పే విధానం బాగా నచ్చేది. పద్యాలను, శ్లోకాలను చక్కగా విశ్లేషించేవారు. ఆ స్ఫూర్తితో ప్రాచీన కావ్యాలు, ప్రేమ్‌చంద్ నవలలు, కథలు చదివాను. హిందీ భాష, సాహిత్యం మీద అభిమానం పెంచుకున్నాను. ఆ ప్రేమ కాలేజి రోజుల్లో ఇంకా పెరిగింది. బీఏలో హిందీ లిటరేచర్ తీసుకున్నాను. చాలా మంది హిందీలో పాస్ మార్కులు వస్తే చాలనే ధోరణితో ఉంటారు. దీంతో హిందీ టీచర్‌కు ప్రాధాన్యం తగ్గింది. హైస్కూల్‌లో అయిదేళ్లు చదివినా హిందీలో మాట్లాడలేరు. దీనికి మన విద్యా విధానంలోని లోపాలే కారణం. టీచర్లు ఎంతసేపూ భాషను సాహిత్యంతో జోడించి చెబుతున్నారు. ఇంతకు మించి వాళ్లకు అదనపు మెటీరియల్ దొరకట్లేదు. అందువల్లే పిల్లలకు హిందీ నేర్పలేకపోతున్నారు. విద్యార్థులూ నేర్చుకోలేకపోతున్నారు. అందుకు భిన్నంగా మా తరగతి గదిలో కొన్ని ప్రయోగాలు చేశాను. రోజూ పాఠం అయిపోయాక విద్యార్థులతో హిందీలో మాట్లాడిస్తాను. వచ్చినా రాకున్నా కచ్చితంగా మాట్లాడాలి. అలా అయితేనే భాష వస్తుందని వాళ్లను ప్రోత్సహిస్తాను. 'సాటర్‌డే.. ఫన్‌డే' పేరుతో పిల్లలతో చిన్న చిన్న నాటికలు వాటిలోని సంభాషణలు వాళ్ల భాషా సామర్థ్యాన్ని పెంచుతాయి. విద్యార్థులతో నీతికథలు చెప్పిస్తాను. మధ్యలో ఏవైనా తెలుగు పదాలు వాడితే హిందీ పదాలు గుర్తు చేస్తాను. పుట్టిన రోజున చాక్లెట్లు కాకుండా పిల్లల కథల పుస్తకాలు తెమ్మని చెప్తాను. తరగతి గదిలో ఒక దండెం కట్టి, ఆ పుస్తకాలను వేలాడదీస్తాను. పిల్లలు తమకు ఇష్టమైన పుస్తకాన్ని తీసుకుని చదువుకోవచ్చు. నేను పిల్లలకే కాదు టీచర్లకూ పాఠాలు చెప్పాను. ఎన్‌సీఈఆర్‌టీ నేషనల్ రిసోర్స్ పర్సన్‌గా హిందీ టీచర్లకు వీడియో, ఆడియో ఎడిటింగ్, పవర్‌పాయింట్ ట్కస్లైడ్ ప్రజెంటేషన్, డిజిటల్ కంటెంట్ రూపకల్పన గురించి నేర్పించాను. ఎస్‌సీఈఆర్‌టీకి కూడా హిందీ రీసోర్స్ పర్సన్‌గా ఉన్నాను. టీ శాట్ కోసం 25 హిందీ పాఠాలు (డిజిటల్) రూపొందించాను.

**పిల్లల్లా చదివా..**

మధ్యలో ఆగిపోయిన చదువును కొనసాగిస్తూ.. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏ (హిందీ), ఎంఫిల్ పూర్తిచేసి 2018లో పీహెచ్‌డీలో చేరాను. ఆ సమయంలో నేను ఓ విద్యార్థిగా మారిపోయాను. కె. శ్యాంసుందర్ గారు నాకు గైడ్. హిందీ బాలసాహిత్యానికి సంబంధించిన తెలంగాణలో ఏ పరిశోధనా జరగలేదు. నాదే మొదటి ప్రయత్నం. నేషనల్ బుక్ ట్రస్ట్ (ఎన్‌బీటీ) ప్రచురించిన హిందీ బాలసాహిత్యం గురించి నేను పరిశోధన చేశాను. ఇందులో ఎన్‌బీటీ హిందీ బాలసాహిత్య వర్గీకరణ, వివిధ దశలను విశ్లేషించడంతోపాటు పిల్లల ఆలోచనల్లో, సృజనాత్మకతలో వచ్చిన మార్పుల్ని కూడా చర్చించాను.

# అక్షర అర్చన!





శిథిల స్థితిలో నిర్మాణాలు.తాగునీరు లేని తరగతి గదులు. విరిగిన బెంచీలు. ముక్కలైపోయిన కుర్చీలు. పిడికెడు మంది విద్యార్థులు. ఇదంతా ఆమె బాధ్యత తీసుకోవడానికి ముందు మాట. అర్చన నోగూరి ప్రధానోపాధ్యాయురాలి హోదాలో కాలుపెట్టగానే పరిస్థితుల్లో మార్పు వచ్చింది. కొద్దికాలంలోనే అత్యుత్తమ పాఠశాల స్థాయికి చేరింది ఆ సర్కారు బడి. ఆ చొరవకు గుర్తింపుగానే ఆమె జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు.'పాఠశాల సమాజానికి దూరంగా ఉండొద్దు. సమాజంలో ఓ భాగం కావాలి. అంతెందుకు? ప్రభుత్వ పాఠశాలల కోసం సర్కారు చాలా చేస్తున్నది. ఉచితంగా పుస్తకాలు ఇస్తున్నది. మధ్యాహ్న భోజనంలో పోషకాహారం అందిస్తున్నది. యూనిఫామ్ సమకూరుస్తున్నది. టీచర్లు కూడా ఎంతోకొంత చేయగలిగితేనే పిల్లలు అన్ని రకాలుగా ఎదుగుతారు'.. ఇప్పుడే కాదు. విద్యార్థి దశ నుంచీ బోధన రంగం మీద నా నిశ్చితాభిప్రాయం ఇది. ఇరవై మూడేండ్ల క్రితం.. నా కల నిజమైంది. ఏరికోరి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నాను. చాలా పాఠశాలల్లో పనిచేశాను. పదేండ్ల క్రితం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం రెబ్బెన పల్లి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలిగా వచ్చాను.

రెండు వేల జనాభా ఉన్న పెద్ద గ్రామం అది. కానీ, పాఠశాలలో 30 మంది విద్యార్థులే ఉన్నారు. దాదాపు మూతపడే స్థితిలో ఉంది. ఒక బడి తలుపులు మూసుకుంటే.. వందల జీవితాలు చీకటి పాలవుతాయి. ఏ విద్యాలయానికీ ఆ దుస్థితి రాకూడదు. ఎలాగైనా మా పాఠశాలను బతికించుకోవాలని నిర్ణయించుకున్నా. ఇక్కడ ఇంగ్లిష్ మీడియం లేకపోవడంతో చాలామంది తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాలకు పంపేవారు. ఇంటింటికీ తిరిగి కన్నవారితో మాట్లాడాను. టీచర్లు లేరు, తాగునీటి వసతి లేదు, కనీసం ఇంగ్లిష్ మీడియం ఉన్నా పంపేవాళ్లం.. ఇలా రకరకాల కారణాలు చెప్పారు. గ్రామసభ నిర్వహించి అందరి సహకారం కోరాను. సానుకూల స్పందన వచ్చింది. ఆ భరోసాతో బడి సమీపంలోని ఎస్సీ కాలనీలో ప్రతి కుటుంబాన్నీ కలిశాను. ఆర్థిక భారంతో పిల్లలను చదివించలేకపోతున్న తల్లిదండ్రులతో మాట్లాడి 25 మంది పిల్లల్ని చేర్చుకున్నాను.

**పట్టుదలతో మెప్పించి..**

రోజూ అందరికంటే ముందు నేనే బడికి వెళ్లేదాన్ని. లెక్కలు రాని పిల్లలకు లెక్కలు నేర్పేదాన్ని. తెలుగులో వెనుకబడినవారికి చదవడం, రాయడం అలవాటు చేయించాను. ఆ ఏడాది విద్యార్థుల్లో వచ్చిన మార్పును అంతా గమనించారు. దీంతో రెండో ఏడాది 90 మంది పిల్లలు వచ్చారు. ఆ తర్వాత, రాష్ట్ర ప్రభుత్వ చొరవతో మా పాఠశాల పూర్తిస్థాయి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌గా మారింది. దీంతో పక్కనున్న ఎల్లారం గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పాతిక మందిని చేర్పించారు. వాళ్లను చూసి ముత్యంపేట, చింతపల్లి, దండేపల్లి, వెంకటాపూర్ నుంచీ పిల్లలు వచ్చారు. అయితే, విద్యార్థుల సంఖ్య పెరిగాక కూడా తాగునీటి వసతి ఉండేది కాదు. తరగతి గదులూ అంతంతమాత్రమే. సర్పంచ్ చొరవ తీసుకుని.. పాడైపోయిన రెండు గదులను బాగు చేయించారు.

అప్పటి ఎమ్మెల్సీ రూ.1.10 లక్షలతో బోరు వేయించారు. మోటారు పెట్టించారు. ఆ తర్వాత రెబ్బనపల్లికి చెందిన రాజేంద్రప్రసాద్ అనే ప్రవాస పూర్వ విద్యార్థి బెంచీలు, వాటర్ ప్యూరిఫయర్ సమకూర్చారు. ఇవన్నీ చూసి.. హైదరాబాద్ నుంచి ఓ ఫౌండేషన్ డిజిటల్ ఎడ్యుకేషన్ పెట్టండి మేము మద్దతు ఇస్తామని ముందుకొచ్చింది. ఆరు కంప్యూటర్లు అందించింది. వాటితో ఒక ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నాం. పిల్లలకు కంప్యూటర్ బేసిక్స్ నేర్పేందుకు ఒక ఇన్‌స్ట్రక్టర్‌ను నియమించి.. నా సొంత డబ్బుతో నెలకు రూ.3 వేల జీతం ఇస్తున్నాను. అలా పిల్లల సంఖ్య 190కి పెరిగింది. విద్యార్థులకు సరిపడా సిబ్బంది లేకపోవడంతో.. దాతల సహకారంతో ఇద్దరు ప్రైవేటు టీచర్లను పెట్టుకున్నాం. అయినా మరో ఇద్దరు అవసరం అయ్యారు. సొంత నిధులతో వాళ్లనూ నియమించాను. మొత్తం ఆరుగురు టీచర్లు రావడంతో ఒక్కసారిగా అంతా మారిపోయింది. కరాటే ఇన్‌స్ట్రక్టర్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాం. ఆడపిల్లలకు ఆత్మరక్షణ అవసరమనే ఉద్దేశంతో ప్రత్యేక కరాటే తరగతులు నిర్వహిస్తున్నాం.

**ప్రపంచంతో పరిచయం..**

ప్రతి క్లాస్ రూమ్‌కు ఒక రీడింగ్ కార్నర్ (లైబ్రరీ) ఏర్పాటు చేశాం. అక్కడ 100 నుంచి 150 పుస్తకాలు ఉంటాయి. ఖాళీ సమయంలో వాటిని చదువుకోవచ్చు. చదవగానే సరిపోదు, మరునాడు సమీక్ష రాసుకొని రావాలనే నియమం పెట్టాం. దీనివల్ల వ్యక్తీకరణ మెరుగుపడుతుంది. ఎంతో మెరుగుపడింది కూడా. మా పిల్లలు చిన్నచిన్న కథలు రాస్తున్నారు. వాటన్నిటినీ ఓ పుస్తకంగా తీసుకొచ్చే ఆలోచన ఉంది. విద్యార్థులను తరచూ బయటికి తీసుకు వెళ్తాను. రైతులతో, గొర్రెల కాపరులతో, పంచాయతీ సిబ్బందితో.. ఇలా రకరకాల వ్యక్తులతో మాట్లాడిస్తాను. పర్యావరణ పరిరక్షణపైనా అవగాహన కల్పిస్తున్నా. ఇటీవల మట్టి వినాయకులను తయారు చేసి పంపిణీ చేశారు మా విద్యార్థులు. రెసిడెన్షియల్ స్కూల్‌లో, మోడల్ స్కూల్‌లో గణనీయమైన సీట్లు సాధిస్తున్నారు మా వాళ్లు. ఒకరికి హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశం లభించింది. మా తాత నోగూరి పురుషోత్తం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. మనసున్న మనిషి. ఎన్నో జీవితాను తీర్చిదిద్దారు. ఆయన స్ఫూర్తితోనే నేను ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నా. ఉద్యోగంలో చేరాక డిగ్రీ, నాలుగు పీజీలు చేశాను. పీహెచ్‌డీ చేస్తున్నాను. ఇటీవల అందుకున్న జాతీయ అవార్డును సమష్టి కృషి ఫలితంగా భావిస్తాను. బడిని బాగు చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

